File Copy
Department of Information and Public Relations, Hyd. A. P.

స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 15 సంచిక 145 | హైదరాబాద్ | సోమవారం | 4-6-1962 | 4 పేజీలు 7 నయాపైసలు

ప్యూర్ సిల్క్, ఆర్టు సిల్క్ మరియు నైలాన్ చీరెల
అధునాతన స్టాక్
పులెన్ షూటింగ్స్, షెర్టింగ్స్, ప్రింటెడ్ డ్రెస్ వస్త్రములన్నియు లభించు కేంద్రము
అగర్వాల్ బ్రదర్స్
టెక్స్‌టోరియం
ఆబిడ్ రోడ్, ఫోన్: 35418 హైదరాబాద్.

తుంకూరు ఉపఎన్నికలో 30 శాతంపోలింగ్

బెంగుళూరు, జూన్ 8

మైసూరు మంత్రి మండలిలో చేరిన ఎం. వి. కృష్ణప్ప రాజీనామా వల్ల లోక్ సభ తుంకూరు స్థానానికి ఏర్పడిన ఖాళీ భర్తీకై నేడు జరిగిన ఉపఎన్నికలో మొత్తం 4 లక్షల 80 వేల ఓటర్లలో దాదాపు 30 శాతం ఓట్లు వేశారు. వర్షాలు పడుతున్నందున చాలమంది పొలం పనులపై శ్రద్ధవహిస్తుండడమే ఈ మందకొడి పోలింగుకు కారణమంటున్నారు. యు.పి. కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అతుల్ ప్రసాద్ జైన్, బుద్ధజాన్ (పి.ఎస్.పి.), సుబ్రహ్మణ్యస్వామి (జనసంఘ) పోటీచేశారు.

10/724

కృశ్చేవ్ 'వెన్నసిద్ధాంతం'

మాస్కో, జూన్ 8

అమెరికాలో 55 లక్షల మిలియన్‌ల మంది నిరుద్యోగులుగా ఉన్నందున మరికొన్ని మిలియన్ల మందికి జీవనాధారానికి అవసరమయినంత వేతనం లభించనందున అక్కడి దుకాణాల్లోని వెన్నను వారుకొనుక్కోలేకపోతున్నందున వెన్నపుష్కలముగా ఉన్నట్లు కనిపిస్తున్నదని రష్యా ప్రధాని కృశ్చేవ్ ప్రవచించాడు. రష్యాలో పశివారికి కొనుగోలు శక్తి పెరిగినందున దుకాణాలలో వస్తువులకన్న ప్రజలవద్ద ధనం ఎక్కువైపోవడంతో ధరలు పెంచాల్సి వచ్చిందని అందువల్ల మాస్కో దుకాణాల్లో వెన్న దొరకక ధరలు పెంచామని కృశ్చేవ్ వ్యాఖ్యానించాడు.

విద్యాసంస్థల్లో ప్రవేశానికి ప్రాంతీయ నియమాలు ఉండరాదు

ప్యారిస్ వద్ద విమాన ప్రమాదం: 130 మంది మృతి

ఆర్లీ విమానాశ్రయం నుండి బయలుదేరి వంద అడుగుల ఎత్తులేచి కూలిందట

ప్యారిస్, జూన్ 8

స్థానిక ఆర్లీ విమానాశ్రయం నుండి బయలుదేరి వంద అడుగుల ఎత్తుకు లేచిన ఒక ఏర్ ఫ్రాన్స్ బోయింగ్ 707 విమానం ఆకాశ మధ్యంలో ప్రేలి మండుతూ కూలిపోయిన ప్రమాదంలో నేడు మొత్తం 130 మంది చనిపోయారు. వీరిలో 82 మంది స్త్రీలువున్నారు.

ఈవిమానం అట్లాంటా అర్ట్ అసోసియేషన్ వారికై నడుపబడుతున్నది జార్జియాలోని అట్లాంటాకు ఇది ప్రయాణమయింది.

ఈబోయింగ్ విమానప్రమాదంలో బ్రతికి గాయాలతో బైటపడ్డవారు ఇద్దరేనని ప్రకటింపబడింది. విమానం లోని ఏర్ హోస్టెస్‌లు ఇద్దరూ విమానపు చివరిభాగంలో ఉండడంవల్ల ఆ ముక్కచిరిగి దూరంగా ఎగిరిపడడంతో బ్రతికి బైటపడగలిగారు.

విమానాశ్రయం సమీపాకాశంగల ఒక ఇంటిపక్క ఈ విమానం కూలిపోవడం జరిగింది. విమానం మండుతుండగా పేలుడుతో అదుపుయిత్న దూరంకనబడుతుకొంటింది. ఏర్ హోస్టెస్‌లు ఇద్దరూ తప్ప మిగిలినవారంతా చనిపోయారు. మాడి కాలిపోయిన శవాలను తప్పడానికి చుట్టువల్ల స్త్రీలు టార్పాలిన్లు పట్టారు తెల్పారు. విమానం కూలి పడినదుప ఇల్లు పనీ దెబ్బతిన్న లేదట. శవాలన్నింటిని ఆ ఇంటి తోటలోకి చేర్చారు.

ఒక్క విమాన ప్రమాదంలో 130 మంది చనిపోవడం ఇంతవరకూ ఎప్పుడూజరగలేదనిఅనుకుంటున్నారు. చనిపోయినవారిలో అట్లాంటా అర్టు అసోసియేషన్‌కు చెందిన 122 మంది అమెరికన్లు. ఒక ఏర్ ఫ్రాన్స్ అధికారి, 7 మంది వైమానికులు ఉన్నారని తెలుపబడుతున్నది మరో వైమానికుడుకూడా చనిపోయినట్లుమొదట్లో భావించబడింది కాని చాలా తీవ్రస్థితిలో ఆతడింకా బ్రతికే ఉన్నట్లు తరువాత ప్రకటించారు.

కాసనమండలిఎన్నికలకు యు.డి.ఎఫ్. అభ్యర్థులు

శ్రీ మాల కొండారెడ్డి,
శ్రీ సుధాకర రావులను నిలపాలని నిర్ణయం

హైదరాబాద్, జూన్ 8

ఆంధ్ర ప్రదేశ్ శాసనమండలికి అసెంబ్లీ నియోజకవర్గమండలిఎన్నికలో పదవకాలిన స్థానాలకుగాను పోటీ చేసి, సుధాకరరావు, ఆర్వీఎస్ శ్రీ మాలకొండారెడ్డిని అభ్యర్థులుగా యునైటెడ్ డెమోక్రాటిక్ ఫ్రంట్ నిలుప నిర్ణయించింది.

రాష్ట్ర శాసనసభలోని స్వతంత్ర శాసన సభ్యులతో ఏర్పాటైన యునైటెడ్ డెమోక్రాటిక్ ఫ్రంట్ సమావేశాలు మే 31, జూన్ 1,2 తేదీల్లో జరిగాయి. రాష్ట్రాన్ని ఎదుర్కొంటున్న రాజకీయార్థిక సమస్యలు చర్చించబడినట్లు తెలుస్తున్నది.

యు.డి.ఎఫ్ నాయకుడు శ్రీకె.వి. నారాయణరెడ్డి శాసనసభలోను వెలుపల కూడా యు-డి-ఎఫ్- పనిచేయవలసిన అవశ్యకతను తెలిపారు-ఆయన రాష్ట్రం ఎదుర్కోవలసినస్తున్న విద్యుచ్ఛక్తి కొరతను కూడా ప్రస్తావించి యీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుచూపుతో ప్రవర్తించనందుకు విమర్శించారు. ఆర్-టి-సి- సర్వీసులు గ్రామాలలో వారికి చాలా ఇబ్బందికరంగా ఉంటున్నాయంటూ ఆయన కార్పొరేషన్ నిర్వహణపై ఒక బహిరంగవిచారణ జరిపించాలని కోరారు.

యు-డి-ఎఫ్- వివిధ వ్యవహారాల పరిశీలనకై కమిటీల ఏర్పాటుకు సమావేశంలో ఆమోదింపబడింది.

ఎగుమతి ప్రోత్సాహక చర్యలు

న్యూఢిల్లీ, జూన్ 8

కేంద్ర అంతర్జాతీయ వ్యాపార మంత్రి ఎగుమతి ప్రోత్సాహక సమితులలోను, ఎగుమతి ప్రోత్సాహక వ్యవస్థలలోను జరిపిన చర్చలఫలితంగా ఎగుమతి ప్రోత్సాహక రంగంలో నిర్వహణ పద్ధతులను సరళీకృతం చేయడమయిందని కేంద్ర వాణిజ్య, పారిశ్రామిక మంత్రిత్వశాఖ పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

ఫలితంగా సుంకం ముదరాలూ, తదితర క్లెయిములూ త్వరితంగా పరిష్కరించబడతాయి. ఈ క్లెయిములు త్వరితంగా పరిష్కృతమవడంలో యిబ్బందు లెదుర్కోవలసి వచ్చినపుడు కేంద్ర అంతరాష్ట్రీయ వ్యాపార శాఖలో ప్రోత్సాహక చర్యలశాఖ డైరెక్టరుకు తెలియజేయవచ్చును. క్లెయిములన్నిటిని త్వరితంగా పరిష్కరించడానికి సర్వవిధాల కృషి జరుగుతుందని గూడా ఆ ప్రకటనలోవుంది.

హైదరాబాద్ మాన్సూన్

రేసులు ఆగస్టు 19 నుండి ప్రారంభమై అక్టోబరు 7 వరకు సాగుతాయని హైదరాబాద్ రేస్ క్లబ్ ప్రకటించింది- ప్రతి ఆదివారాలందు 8 మీటింగ్స్ ఉంటాయట-

యూనివర్సిటీలకు జాతీయ సమైక్యతామండలిసూచన

పత్రికల్లో భావనమైక్యతా సాధనకై పత్రికలనుసరించాల్సిన నియమాల ముసాయిదాపరిశీలన

న్యూఢిల్లీ, జూన్ 8

విశ్వవిద్యాలయాలలో హిందీ బోధనా భాషగా రూపొందగలిగేవరకూ ఆంగ్లమే బోధనా భాషగా ఉండాలనీ విద్యాస్థాయి ఏమాత్రం దిగజారకుండా జాగ్రత్తతో తగు ఏర్పాట్లన్నీ సిద్ధమైన పిమ్మటనే క్రమంగా ఆంగ్లభాషను తొలగించాలనీ జాతీయసమైక్యతా మండలి నేడు నిర్ధారించింది. వైస్ కమిషన్ సిఫారసుల్ని దృష్టిలో ఉంచుకొని పత్రికా ప్రతినిధులతో సంప్రదించిన మీదట పత్రికల నియమావళిని తయారుచేసేందుకై ఒక కమిటీని వేయాలనికూడా ప్రభుత్వానికి సూచించబడింది.

నిన్న నేడు సాగిన జాతీయ సమైక్యతా మండలి సమావేశాలు నేడు ముగిశాయి.

యూనివర్సిటీలలో ఇతర విద్యాసంస్థల్లోను జన్మస్థలం, నివాసస్థలం, కులం, వర్గం మున్నగు అంశాల్ని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు ప్రవేశం ఇవ్వడం గాని ఇవ్వకపోవడంగాని జరుగరాదని జాతీయ సమైక్యతామండలి నేడు యూనివర్సిటీలకు సూచించింది- [illegible] ఉన్నసీట్లకు ఇది వర్తించదు.

పాఠశాలలు, కాలేజీలలో ఇంగ్లీషు, హిందీభాషాబోధనలు ఉన్నతస్థాయిలో ఉండాలని గత సంవత్సరం ముఖ్యమంత్రుల సమావేశంలో కాంచించిన నిర్ణయాన్ని జాతీయ సమైక్యతా మండలి నేడు ధ్రువపరిచింది-

గ్రామస్థాయిలో పంచాయతీ ఎన్నికలప్పుడు పార్టీరాజకీయాలు పనిచేయరాదనిఆమోదిస్తూ జాతీయసమైక్యతా మండలి పంచాయత్‌రాజ్ ఎన్నికలకు ఉద్దేశించిన నియమావళి తయారు చేయాలన్న ప్రతిపాదనను ప్రస్తుతము పరిశీలించకుండా వదిలివేసింది-

పత్రికల నియమావళి

నేడు జాతీయ సమైక్యతా మండలి పత్రికలు పాటించవలసిన నియమావళి ముసాయిదాను పరిశీలించింది. ఆ ముసాయిదాలో యీదిగువ సూత్రాలున్నాయి:

(1) ప్రజలలో భావనమైక్యత, సుస్థిరత, సమీకృతదృష్టి అలవరుస్తూ జాతికి విశ్వాస పాత్రను పెంపొందించాలి. (2) కులవర్గ మతప్రాంతభాషా ప్రయోజనాలను జాతీయ ప్రయోజనాలకై వదులుకోవాలి (3) దేశాన్ని మరిన్ని ముక్కలుగా విభజించడానికి గాని ప్రజల్లో విభిన్నతల్ని రెచ్చగొట్టడానికిగాని వ్యక్తులు లేదా పార్టీలు లేదా గ్రూపులు చేసే ప్రయత్నాల్ని నిరోధించాలి- (4) వివాదాల పరిష్కారానికి హింసాపద్ధతుల్ని అవలంబించాలనే తత్వాన్ని కచ్చితంగా ప్రతిఘటించాలి- (5) విద్వేషాల్ని రగిల్చే వార్తల్ని నిజానిజాలు తెలుసుకోనిదే ప్రచురించరాదు, అటువంటి వార్తలకు ప్రాధాన్యమిచ్చి ప్రచురించరాదు- (6) జాతిప్రగతికి దేశైక్యతనుగూపించే వార్తలకు ప్రాధాన్యమిచ్చి ప్రచురించాలి-

జాతీయసమైక్యతా సాధనకు పత్రికల బాధ్యతఎంతైనా ఉందని నేడు ప్రసంగించిన వారందరూ ఉద్ఘాటించారు-

జాతీయ సమైక్యతానవరాన్ని రూపొందే డాక్యుమెంటరీలు, చిన్న ఫిల్ముల నిర్మాణానికై కొందరు ఫిల్ం నిర్మాతలు కాంచిన ప్రతిపాదన హర్షిస్తూ జాతీయ సమైక్యతా మండలి ఆ ప్రతిపాదనను కేంద్ర సమాచార ప్రసారశాఖ పరిశీలనకు ఉంచింది- మండలి యీపారి సమావేశమైనప్పటికి ప్రభుత్వ నివేదిక అందజేయబడాల్సి ఉంది-

ఈపారి జాతీయ సమైక్యతామండలి సమావేశం సెప్టెంబరు - అక్టోబరులలో హైదరాబాద్‌లోగాని, బెంగుళూరులోగాని జరుగగలదు-

అశోక మెహతాకమిటీ

జాతీయ సమైక్యతా-మతతత్వాన్ని గురించి పరిశీలించడానికి జాతీయ సమైక్యతా మండలి నిన్నటి సమావేశంలో ఏర్పాటైన అశోక్ మెహతా కమిటీ జూన్ 28 వ తేదీ సమావేశాలు నిర్వహిస్తుంది. ఈ కమిటీ సమావేశానికి కేంద్ర హోం మంత్రి శ్రీ లాల్ బహదుర్ శాస్త్రి అధ్యక్షత వహిస్తారు.

సాంకేతిక వృత్తి విద్యార్హతల పరిధి పెంపు

న్యూఢిల్లీ, జూన్ 8

కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోవున్న ఉద్యోగాలలోనూ ఉన్నత క్రింది తరగతి ఉద్యోగాలలోనూ సర్వీసులలోనూ రెండు సంవత్సరాల నిమిత్తం ఉత్తర ప్రదేశ్ సాంకేతిక విద్యాశాఖ డైరెక్టరు కామ్పూరులోని ప్రభుత్వ తోళ్ళ పారిశ్రామిక సంస్థలోని విద్యార్థులకు తోలు వస్తువుల తయారీలో ఇచ్చే సర్టిఫికెట్టునూ, దయాల్‌బాగ్ అగ్రాలోని తోలు పనులు నేర్చే హస్తకళా విద్యార్థులకు తోలు వస్తులలో నైపుణ్యం సంపాదించినందుకు గాను ఇచ్చే సర్టిఫికెట్టునూ జాతీయస్థాయిగా గుర్తించడానికి భారత ప్రభుత్వము నిర్ణయించింది.

.....

కర్నూలులో ఆదర్శ వివాహాలు

శ్రీ శివరామ దీక్షిత మానవ సంస్కరణ మండలి

వార్షికోత్సవ సందర్భంలో

కర్నూలు, జూన్ 8

శ్రీ శివరామ దీక్షిత మానవ సంస్కరణ మండలి 28 వ వార్షికోత్సవం కర్నూలులోని సాయిబాబా మందిరంలో గత నెల 26, 27 తేదీలలో జరిగింది. గత నెల 26 వ తేదీ ఉదయం శ్రీ నర్సప్ప అధ్యక్షతన 8 ఆదర్శ వివాహాలు జరిగాయి. సాయంత్రం జరిగిన సభలో పలువురు విశ్వమానవ సౌభ్రాతృత్వం గురించి ఉపన్యసించారు. మర్నాడు ఉదయం శ్రీ భూమానంద మందిపుల రాజయోగీశ్వరులవారి అధ్యక్షత మండ. 28 వ వార్షికోత్సవం జరిగింది. సాయంత్రం జరిగిన సభకు రాష్ట్ర దేవాలయాల మంత్రిణి శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి అధ్యక్షత వహించారు. పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పాలాది రామయ్య, శ్రీ పి. గిడ్డయ్య, శ్రీ కె. చిన్నఅన్నయ్య, శ్రీ ఆర్. కృష్ణమూర్తి, శ్రీ టి. కె. ఆర్ శర్మ, జి. చిన్నయ్య, శ్రీ ఎన్. ఎస్ గుప్త, శ్రీమతి రామానుజమ్మ ప్రభృతులు సభలో ఉపన్యసించారు. దేవాలయాల మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి తమ ప్రవచనంలో తెలంగాణాలోని హరిజనుల అభివృద్ధికై కృషి చేస్తున్న శ్రీ అరిగె రామస్వామి సేవా నిరతిని పేర్కొని ఆయనకు కృతజ్ఞతాభివందన మాలర్పిస్తున్నామన్నారు. తర్వాత మండలి కార్యదర్శి శ్రీ సి.వి. గుప్త సంస్థ వార్షిక నివేదికను చదివారు. వార్షికోత్సవ కార్యక్రమాలకు వెయ్యిమంది ప్రజలు హాజరైనారు.

హయ్యర్ సెకండరీ మల్టీపర్పస్‌స్కూళ్ళ పబ్లిక్ పరీక్షలు

నిబంధనలకు సవరణ

హైదరాబాద్, జూన్ 8

ఆంధ్ర పాఠ్యక్రమం ప్రకారం హయ్యర్ సెకండరీ మల్టీపర్పస్ స్కూళ్ళ లీవింగ్ సర్టిఫికెట్ పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన నిబంధనల (రూల్సు)కు ఈ క్రింది సవరణ అమలులోకి వచ్చింది.

హయ్యర్ సెకండరీ, మల్టీపర్పస్ స్కూలు పబ్లిక్ పరీక్షలలో ఒకసబ్జెక్టు గాని అంతకు యెక్కువ సబ్జెక్టులు గాని తప్పిపోయిన అభ్యర్థి తర్వాత జరిగే పబ్లిక్ పరీక్షలకు హాజరైపోయిన సబ్జెక్టును పూర్తి చేసుకోవచ్చును- పబ్లిక్ పరీక్షలో అన్ని సబ్జెక్టుందు తప్పినాని. అయా సబ్జెక్టులందు తప్పినాని వున్న అభ్యర్థి 12 వ తరగతిలో సప్లిమెంటరీ విద్యార్థులుగా పాఠశాలలో చేరి ఒక సంవత్సరం చదువుటకు వీలు కల్పించబడినది-

హయ్యర్ సెకండరీ, లేక మల్టీపర్పస్ స్కూల్ లీవింగ్ సర్టిఫికెట్ పరీక్షలలో ఉత్తీర్ణుడైన అభ్యర్థి తాను చదవిన సబ్జెక్టులకు పరీక్షలలో సరియైన ఫలితాలు రాకపోతేను, కొత్త సబ్జెక్టులలో ఉత్తీర్ణుడు కావాలన్న అభిలాషవుంటేను తిరిగిఆతడు పూర్తి పరీక్షలకు హాజరు కావడానికి అవకాశం యివ్వబడుతుంది- ఈ అవకాశాన్ని మరో విద్యాసంవత్సరములోపల ఆతడు వినియోగించుకోవలసి వుంటుంది- ఈ పబ్లిక్ పరీక్షలకు మొట్టమొదట హాజరైన సంవత్సరం నుంచి రెండేండ్లలోగా జరిగే పరీక్షలకు హాజరు కావడానికి అభ్యర్థి అనుమతించబడకూడదని పైన పరిణామాలు వివరించబడినది.

మేడేపల్లిలో యువజన ఉత్సవాలు

పాలేరు సమితి ఆధ్వర్యాన

ఖమ్మం, జూన్ 8

శ్రీ నరసింహస్వామి వారి కల్యాణోత్సవ సందర్భంలో పాలేరు పంచాయతీ సమితి ఆధ్వర్యాన మేడేపల్లి గ్రామంలో గత నెల 19,20, 21 తేదీలలో స్థానిక యువజన మండలి సహకారంతో యువజనోత్సవాలు జరుపబడినవి. పాలేరు బి.డి.ఓ., శ్రీ జి పురుషోత్తం యువజనోత్సవాలను ప్రారంభించారు. యువజన ఉత్సవాల సందర్భంలో నిర్వహించబడ్డ సాంస్కృతిక క్రీడా పోటీలందు యూత్ క్లబులు, మహిళా మండలులు, బాలల మండలులకు చెందిన సభ్యులు పాల్గొన్నారు. ఈ పోటీలందు గెలుపొందినవారికి పాలేరు సమితి అధ్యక్షులు శ్రీ రావుల పాటి సత్యనారాయణరావు బహుమతి ప్రదానం చేశారు. బహుమతి ప్రదాన సభకు జిల్లా విద్యాశాఖ (ఇన్‌ఛార్జి) అధికారి శ్రీ యు. ఉమామహేశ్వరరావు అధ్యక్షత వహించారు.

వెనిజులా ప్రభుత్వంపై నౌకాసైనికుల తిరుగుబాటు

వెంటనే నాయకుల అరెస్టుతో మొగ్గలోనే త్రుంచివేయబడిందట

కారకాస్, జూన్ 8

వెనిజులా ప్రభుత్వంపై నేడు పూర్టో కాబెలో నౌకాస్థావరంవద్ద గల సైనికులు తిరుగుబాటు చేయడము, వారినాయకుడు కెప్టెన్ నూన్యూజ్ పోంటే రోడ్రిగ్యూజ్ ప్రభుత్వ దళాలకు లొంగిపోవడం జరిగింది.

ఇటీవల 100 మైళ్ళదూరంలో ఫ్లోరెంటోలో కాబెలో నౌకాస్థావరం దగ్గర 1200 వెనిజులా నౌకాసైనికులు వెనిజులా ప్రభుత్వంపై తిరుగుబాటు జరిపారు. నౌకాస్థావరం కెండక్ కమాండింగ్ అధికారి పెడ్రో మెడీనా సిల్వా వాయత్వాన తిరుగుబాటు జరిగింది.

పుయర్టో కాబెల్లోకు 80 కి.మీ మీటర్ల దూరంలోవున్న మొగాస్ నగరంలోని కొన్ని సైనికదళాలు గూడ తిరుగుబాటు ఉద్యమంలో చేరినట్లు తెలిసింది.

తిరుగుబాటు నడచుటకు ప్రభుత్వ సైనికులు యత్నిస్తున్నారట.

నౌకా సిబ్బంది కెప్టెన్ విభాగం మూడో కమాండర్ కాప్టెన్ మాచ్యూలో పోంటే రోడ్రిగ్యూజ్ తిరుగుబాటుదారులకు వాయత్వం వహించారని తర్వాత అధికారవర్గాలు ప్రకటించినవి

స్థానిక కమాండర్ కాప్టెన్ జేవిర్ కార్వాజెల్‌ను తిరుగుబాటుదారులు అరెస్టుచేశారట. తిరుగుబాటుదారులు నౌకా స్థావరాన్ని నౌకా కేంద్ర పోలీస్ కేంద్ర కార్యాలయాన్ని మాత్రం వశపరచుకున్నారట.

నౌకా స్థావరంపై ప్రభుత్వ విమానాలు బాంబులతో దాడి జరిపినవని తర్వాత ప్రకటింపబడింది- కాని తిరుగుబాటును మాత్రం అణచలేక పోయారట-

నేటిరాత్రి వెల్వడిన వార్తల ప్రకారం యీ తిరుగుబాటును ప్రభుత్వదళాలు అణచివేసినట్లు తెలుపబడింది ఈ విప్లవానికి ఉపవాయకుడుగా పనిచేసిన కమాండర్ పెడ్రో మెడీనా సిల్వా యీ ఉదయమే పట్టుకొనబడ్డాడట.

...—

భాగ్యనగర్ నాటక కళా సమితి స్థాపన

హైదరాబాద్, జూన్ 8

భాగ్యనగర్ నాటక కళా సమితి పేరిట ఒక సంస్థ ప్రాంతీయవారుగలిగిన బుద్ధిరాంగుప్తబిల్డింగ్సువందు జూన్ 1వ స్థాపించబడినది ఈ సమావేశమునకు శ్రీ బొమ్మారెడ్డి వెంకట్రామిరెడ్డి అధ్యక్షత వహించారు. పలువురు సభ్యులు సమితి ఆశయములనుగూర్చి మాట్లాడినారు. ఈ క్రింది కార్యకర్తలు ఏకగ్రీవముగా ఎన్నుకోబడినారు:

అధ్యక్షులు: శ్రీ బొమ్మారెడ్డి వెంకట్రామిరెడ్డి, కార్యదర్శి: శ్రీ కందులపాటి వెంకట సుబ్బారావు- సమావేశమునందు వెంటనే యీ సమితిని రిజిస్టర్ చేయించుటకు నిర్ణయించినారు; సమావేశము తేనీటి విందుతో ముగిసినది.

సాంకేతిక విద్యా సంస్థలలో మెట్రిక్ పద్ధతి

న్యూఢిల్లీ, జూన్ 8

సాంకేతిక విద్యా సంస్థలలో మెట్రిక్ పద్ధతి చాలును ప్రవేశపెట్టే విషయమై శాకర్ సంఘం చేసిన సిఫార్సులను అనుసరించవలసిందని భారత ప్రభుత్వం ఒక లేఖలో రాష్ట్ర ప్రభుత్వాలనూ, విశ్వవిద్యాలయాలనూ, సాంకేతిక విద్యా సంస్థలనూ కోరింది-

సాంకేతిక విజ్ఞాన ఇంజనీరింగు పట్టభద్రులూ, డిప్లొమాదారులూ తమ వృత్తి విధులనిర్వహణలో మెట్రిక్ పద్ధతిని వాడుకలోనికి పాటుపడ్డాల్సి వీలైనంత తంరలో అలవరుచుకోవాలని అందులో పేర్కొన్నారు-

ఇంజనీరింగు, సాంకేతిక విషయాలు బోధించేందుకు కొన్ని సంవత్సరాలవరకూ అడుగులూ-పౌనులు మానం, మెట్రిక్ మానాలను వాడుచేయవలసి వచ్చినా, క్రమేణా లోపలకు మెట్రిక్ మానాన్నే వాడేందుకు శ్రద్ధ వహించాలని అందులో కోరబడింది- మెట్రిక్ పద్ధతి వాడుక ప్రవేశపెట్టిన దశలలో జరగాలని అందులో సూచించారు-

ఐదేళ్ల ఇంజనీరింగు డిగ్రీ తరగతులలో మొదటిరెండు సంవత్సరాల శిక్షణ తరగతులలోనూ, 1963-64 నుంచి కొత్త పద్ధతిని ప్రవేశపెట్టాలి. 1963-64లో దీనిని మూడవ, నాల్గవ శిక్షణ తరగతులలో ప్రవేశపెట్టాలి డిగ్రీ తరగతుల ఆఖరి సంవత్సరములో యీ పద్ధతిని 1964-65లో ప్రవేశపెట్టాలి ఇంజనీరింగు, సాంకేతిక విజ్ఞాన డిప్లొమా తరగతులలో కూడా మెట్రిక్ పద్ధతి వాడుకకు యిట్టి యే ఛాప్టర్లే జరగాలని ఆ లేఖలో ప్రభుత్వం సూచించింది-

11 సాంకేతిక విద్యా సంస్థలలో బోధనకు మెట్రిక్ మానం వాడుకకు అవసరంగాల పరికరాలను అందజేయడంలో కేంద్ర వాణిజ్య, పారిశ్రామిక మంత్రిత్వశాఖ సాంకేతిక విద్యా సంస్థలకు తోడ్పడడానికి అంగీకరించిందని కూడా అందులో పేర్కొన్నారు.

.....

దర్యాప్తు, కాక్‌కూడా

కోరాయి, నందివనపర్తి గ్రామాలలో కమ్యూనిటీ మాతులు త్రవ్వడానికి ఆయా గ్రామాలకు విడివిడిగా వెయ్యి రూపాయలను హైదరాబాదు జిల్లా పరిషత్తు మంజూరు చేసింది.

ఎల్ ఎల్.బి. పరీక్షాఫలితాలు

హైదరాబాద్, జూన్ 8

గత ఏప్రిల్‌లో ఉస్మానియా విశ్వవిద్యాలయంనిర్వహించినఎల్ ఎల్ బి ప్రీవియస్ మరియు ఫైనల్ పరీక్షాఫలితాలు దిగువ నీయబడినవి:

ఎల్ ఎల్.బి. ప్రీవియస్

ప్రథమ శ్రేణి

173 భీమ్‌సేన్ రావు.

ద్వితీయ శ్రేణి

1 5 6 9 12 13 19 21 22 23 27 28 29 30 34 37 39 40 43 46 49 53 56 61 64 65 66 72 74 75 76 77 78 79 82 83 84 85 86 88 89 90 91 93 95 96 99 100 1 5 6 9 10 11 15 18 23 25 28 29 38 39 42 44 50 51 56 58 59 60 65 66 75 213 15 20 24 38 39 43 48 51 56 61 66 67 68 69 79 80 92 93 95 301 2 20 21 30 48 76 80 83 84 93 96 27 402 6 10 14 22 25 27 28 29 32 34 35 36 39 40 42 43 44 46 50 51 53 54 55 58 59 61 62 68 70 71 76 82 84 87 88 90 94 99 504 5 7 11 13 16 18 19 21 24 27 28 31 35 36 40 41 43 45 48 51.

ఎల్ ఎల్.బి. ఫైనల్

మెరిట్ వారీగా ప్రథమశ్రేణి

659 అన్నపూర్ణా విశ్వయ్య.

590 గొర్లె వెంకటరావు.

ద్వితీయ శ్రేణి

562 63 64 65 69 70 71 72 74 75 76 77 78 79 80 81 82 86 88 89 91 93 94 95 96 97 98 600 3 4 5 6 7 11 12 13 18 21 22 24 28 29 30 31 33 35 37 39 41 43 44 45 47 48 50 51 52 55 57 60 62 63 64 66 67 68 73 76 86 87 88 96 700 2 14 18 26 27 29 33 37 38 47 48 50 55 57 58 60 62 66 67 69 70 72 73 76 78 81 82 83 85 92 93 94 95 97 802 3 4 6 8 9 10 13 19 20 21 22 23 26 28 32 37 38 40 47 48 49 50 51 53.

భూగర్భంలో 85 వ అణ్వస్త్ర ప్రయోగం

వాషింగ్టన్ జూన్ 8

అమెరికా మరొక అణ్వస్త్రమును భూగర్భంలో ప్రేల్చిందని అణుశక్తి కమిషన్ ప్రకటించింది. ఈ సంవత్సరము భూగర్భ పరీక్షల వారంభించి వప్పటినుండి మొన్న జరిపిన యీ ప్రయోగం ముప్పదిఅయిదవది.

ఐ. ఎ. ఎస్. లో సెలక్షన్ గ్రేడ్

హైదరాబాద్, జూన్ 8

ఐ.ఎ.ఎస్.లో రూ. 1800 - 100-20 0 ల వేతనంపై "సెలక్షన్ గ్రేడ్" ను ఏర్పాటుచేయడానికి భారత ప్రభుత్వము నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐ.ఎ.ఎస్. సెలక్షన్ గ్రేడుకు చెందినఉద్యోగాలు7ఉంటాయి ఈ క్రిందివారిని సెలెక్షన్ గ్రేడులో నియమించారు. ఈనియామకాలు1962 మార్చి 1 వ తేదీనుంచి అమలులోకి వస్తాయి. శ్రీ హుమాయూన్ యార్ ఖాన్ మాత్రం శలవు అనంతరము డ్యూటీలో ఎప్పుడుచేరితే అప్పటి నుంచే లెక్కకు వస్తుంది.

శ్రీయుతులు సయ్యద్ అక్బర్ హుసేన్, ఐ.ఎ.ఎస్ (ప్రభుత్వకార్యదర్శి, విద్యాశాఖ సాంఘిక సంక్షేమ విభాగం), ఎన్. భగవాన్‌దాస్, ఐ.ఎ.ఎస్. (వైస్ - చైర్మెన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ) ఐ. రామచంద్రరావు, ఐ.ఎ.ఎస్. (ప్రభుత్వ కార్యదర్శి, హోంశాఖ) ఎ. కృష్ణస్వామి అయ్యంగార్, ఐ-ఎ-ఎస్- (ప్రస్తుతం శలవులో ఉన్నారు-), సి- శేషగిరిరావు, ఐ-ఎ-ఎస్-. (ప్రభుత్వ కార్యదర్శి, రెవెన్యూశాఖ) ఎన్-కె-గురుస్వామి, ఐ-ఎ-ఎస్. (మేనేజింగ్ డైరెక్టర్, సింగరేణి కొయ్యగనుల కంపెనీ లిమిటెడ్, హైదరాబాదు-) హుమాయూన్ యార్ ఖాన్, ఐ-ఎ-ఎస్- (ముఖ్య కార్యదర్శి, గ్రామీణ ఋణాల విభాగము, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా- బొంబాయి-)

PAY-DAY SAVINGS DAY
Purchase
FASHIONS CONCESSION COUPONS
DISCOUNT 10%-15%-20%
FROM AWARD MARKED
FASHIONS ELECTRIC DRY-CLEANERS

ఉక్కుదూలం మీదపడి ముగ్గురిమరణం

మరో 16గురికి గాయాలు

హరిద్వార్, జూన్ 3

దాదాపు 1800 మణుగుల బరువు గల ఒక ఉక్కు దూలం మీద పడి ముగ్గురు కార్మికులు మరణించారు. మరో 16 గురికి గాయాలు తగిలినవి పోయినానినదిపై కట్టబడుచున్న వంతెనస్థలిలో ఒకచోటినుండి మరొకచోటికి మార్చు సందర్భంగా ఉక్కు దూలం 19 గురు కార్మికులపై పడిందట.

ఆఫ్రికాదేశాల సంస్థ

ముసాయిదా నిబంధనావళి ఆమోదం

లాగోస్, జూన్ 3

ఆఫ్రికాదేశాల సంస్థ ముసాయిదా నిబంధనావళి ఆమోదంతో 19 ఆఫ్రికా దేశాల విదేశీయాంగ మంత్రుల 8 రోజుల సమావేశం నిన్నయిచట సమాప్తమైంది.

నిబంధనావళినిగూర్చిసంస్థలో సభ్యత్వం కలిగియుండగల దేశాల అధిపతులు అడ్డిస్ కాబాలో సమావేశమై తీర్చిస్తారు. సమావేశం తేదీఇంకా నిర్ణయం కాలేదు.

16"

డీలక్స్ ఏ.సీ. అసిలేటింగ్



అందచందాల

ఉషా

టేబిలు ఫ్యాన్

సొగసైన స్టీములైను గార్డు.

నేర్పేరు రంగులలో దొరకును.

అది జే ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్

తీరంట్లు;

(a) మెసర్స్: ఉషా సేల్స్ ప్రయివేట్ లిమిటెడ్.
47-3, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్

(b) మెసర్స్: నథూలాల్ జి
67-A. రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్

సెంట్రల్ రైల్వే

టెండరు నోటీసు

నెం: 53/ 5/ 1962/ స్టాటరింగ్/ ఎస్ పి అండ్ కె. జి. డి. కె/ 88

1-7-1962 నుండి ప్రారంభించి 3 మాసములకు విడివిడిగా సికింద్రాబాదువద్ద (కంట్రాక్టు అంచనా విలువ రు 8000/-) మరియు కాజీపేట స్టాటరింగ్ యూనిట్ వద్ద (కంట్రాక్టు అంచనా విలువ రు. 4000/-) గ్రాండ్ ట్రంక్ ఎక్స్ ప్రెస్ డైనింగ్ కార్ సర్వీసుకు, ఉల్లిగడ్డ, ఆలుగడ్డ సప్లయి చేయుటకుగాను సెట్టుకు రు. 2/-చెల్లించి వ్యక్తిగతముగాను లేక పోస్టు ద్వారా సికింద్రాబాదు డివిజనల్ మాపరింటెండెంట్ (స్టాటరింగ్) కార్యాలయములో లభించు నిర్ణీత ఫారములో టెండర్లు కోరబడుచున్నవి.

సమూహాలతో టెండర్లు సీల్డు కవరులో పంపవలెను. టెండర్లు 15-6-1962 మధ్యాహ్నం 15-0 గం॥ తీసుకోబడి అదేరోజు మధ్యాహ్నం 15-15 లకు తెరువబడును.

కేరళలో మిశ్రమ మంత్రివర్గం కొనసాగాలి

శ్రీ సాదికలీ, కేరళ ఉపముఖ్యమంత్రి శంకర్, మన్నాత్ పద్మనాభన్‌ల అభిప్రాయాలు

న్యూఢిల్లీ, జూన్ 3

కేరళలోని మిశ్రమ మంత్రివర్గం కొనసాగాలని తాము మనస్ఫూర్తిగా వాంఛిస్తున్నటుల అఖిల భారత కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ మొన్న యిక్కడ వ్యక్తం చేశారు.

కేరళలో స్కూలు సమస్య గురించి కాంగ్రెసు, ఎ. ఎస్. పి వర్గాలమధ్య యేర్పడ్డ అభిప్రాయభేదాలను వ్యాఖ్యానిస్తూ సాఫీగా నడిచే అక్కడి మిశ్రమ మంత్రివర్గానికి ఒడుదుడుకులనేవి రాకుండా పరిస్థితులను అదుపు చేయుటకు తాము తగు జాగ్రత్తతో అక్కడి పరిస్థితులను గమనించగలమన్న అభిప్రాయాన్ని ఆయన వెల్లడించారు.

స్కూలు సమస్యకు సంబంధించిన వివరాలను తెలుపవలసిందని రాష్ట్ర శాసనసభ కాంగ్రెసు పార్టీని కాంగ్రెసు అధిష్ఠానవర్గం కోరిందని ఈనెల 5వ జరుగనున్న అఖిల భారత కాంగ్రెసు సమావేశంలో కేరళ కాంగ్రెసు నాయకులతో యీ సమస్యపై చర్చలు జరుపగలమని శ్రీ సాదిక్ అలీ చెప్పారు.

కేరళ ఉపముఖ్యమంత్రి భావాలు

కేరళ ఉపముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్ మేన్న తిరువనంతపురంలో విలేఖరులతో మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలోని అప్పర్ ప్రైమరీ స్కూళ్ళు, హైస్కూళ్ళు ప్రైవేటు రంగంలో యీ సంవత్సరం నిర్వహించుటకు అనుమతి యివ్వటం జరిగిందని అదే పద్ధతిలో లోయర్ ప్రైమరీ స్కూళ్ళు నడుపుటకు అనుమతించరాదనటంలో అర్థమేమీ కనపడటం లేదని యిది కేవలం అన్యాయంగా వున్నదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. లోయర్ ప్రైమరీ స్కూళ్ళ నిర్వహణకు తగినన్ని కలిగించే మరో నిర్ణయం చేయవలసిన అవసరమేమొచ్చిందని ఆయనను విలేఖరులు అడిగిన ప్రశ్నకు యిచ్చిన జవాబులో యీ అంశంపై కాంగ్రెసు, పి.ఎస్.పి. పరస్పర విరుద్ధమైన దృక్పథాలతో కూడిన నిర్ణయాలు తీసుకోవటం జటిలస్థితిలోనిదని ప్రజాస్వామ్య యుగంలో ఇలాంటివి తలెత్తటం సహజమని యీ అభిప్రాయభేదాలను మెజారిటీ నిర్ణయాన్నిబట్టి పరిష్కరించుకోవచ్చునన్నారు.

లోయర్ ప్రైమరీ స్కూళ్ళ సమస్య గురించి యీ సంవత్సరం మంత్రి మండలి యెలాంటి నిర్ణయం చేయలేదని కేరళ ఉపముఖ్యమంత్రి చెప్పారు. ఈ వివాదం అపూర్వమైనదిగా భావిస్తున్నామని దీనిని అర్థం చేసుకోలేని స్థితిలో వున్నామని యిది ఒక పెద్ద క్లిష్ట సమస్యగా రూపొందిందని ఆయన చెప్పారు. నిరుడు కొత్త ప్రైవేటు స్కూళ్ళు మంజూరు చేయరాదని మంత్రివర్గం గత సంవత్సరములో నిర్ణయం తీసుకొన్నదని ఆ నిర్ణయాన్నే మరికొంతకాలము అమలులో వుంచితే అప్పర్ ప్రైమరీ స్కూళ్లు, హైస్కూళ్ళు ప్రైవేటు యాజమాన్యాన యీ సంవత్సరము నిర్వహించాలన్న ప్రతిపాదన దానంతటదే విగిపోగలదని శ్రీ శంకర్ అన్నారు. వచ్చేవారం ఢిల్లీలో కాంగ్రెసు అధిష్ఠానవర్గంతో కేరళ కాంగ్రెసు నాయకులు జరుపనున్న సంప్రదింపులలో రాష్ట్రమునకు ముఖ్యమైన అన్ని అంశాలు పరిశీలించబడగలవని కేరళ ఉపముఖ్యమంత్రి తెలియచేశారు.

నిన్న రాష్ట్ర గవర్నర్ శ్రీ వి.వి. గిరిని ఉపముఖ్యమంత్రి శ్రీ శంకర్, హోంమంత్రి శ్రీ పి. టి. చాకో, పరిశ్రమల మంత్రి శ్రీ కె-ఎ- దామోదర మీనన్ ప్రభృతులు కలుసుకొని సంప్రదింపులు జరిపారు.

శ్రీ మన్నాత్ ప్రకటన

కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వ విమోచనోద్యమ నాయకుడు శ్రీ మన్నాత్ పద్మనాభన్ రాష్ట్రంలోని ప్రస్తుత మిశ్రమ మంత్రివర్గంగురించి మొన్న చేసిన ప్రకటనలో యీమంత్రివర్గం భగ్నమయ్యే స్థితిలో కొచ్చిందని రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేటప్పుడు కాంగ్రెసు తాను తీసుకొన్న నిర్ణయానికి స్వస్తి చెప్పిందన్నారు- ఈ మంత్రివర్గం పూర్తిగా రాజీనామా యివ్వాలని అసెంబ్లీ రద్దుకావాలని ఆయన చెప్పారు- ప్రస్తుత మంత్రివర్గం గడువు పూర్తి అయ్యేవరకు అధికారంలో వుండాలని తాము కోరుతున్నామని శ్రీ పద్మనాభన్ అన్నారు-

రాష్ట్రమంత్రులు రాజకీయపజూలు రాష్ట్ర పరిస్థితులను గమనించి వేటి మిశ్రమ మంత్రివర్గం అధికారములో వుండేదుకు తంతగుర్కృషి చేయటమవ పరమున్నదన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తంచేశారు-

కొందరు కాంగ్రెసు మంత్రులు, కాంగ్రెసులోని కొన్ని వర్గాలు కేరళ మిశ్రమ మంత్రివర్గాన్ని కూలద్రోసే వుద్దేశంతో వున్నట్లు కనపడుతున్నదని శ్రీ పద్మనాభన్ ఆరోపించారు

...—

ఆర్థికాభివృద్ధి పద్ధతుల పరిశీలన

భారత - జపాన్ దేశాలకు మధ్య సహకారం

న్యూఢిల్లీ, జూన్ 3

ఆర్థికాభివృద్ధి పద్ధతుల పరిశీలన విషయములో భారత-జపాన్ దేశాల మధ్య సన్నిహిత సహకారం పెంపొందింప చేయడానికి ప్రణాళికా సంఘం ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఈ సంఘానికి డా॥ సి- డి- దేశముఖ్ అధ్యక్షులుగానూ ప్రొఫెసరు పి- సి- మహాలానోబిస్, శ్రీ శరత్‌రామ్ సభ్యులుగాను, శ్రీ జగదీష్ భగవతి కార్యదర్శిగాను ఉంటారు. ఈ సంఘము ఆర్థిక అభివృద్ధికి సంబంధించిన దీర్ఘకాలిక సమస్యలను గురించి పరిశీలన జరిపి, ఆర్థికాభివృద్ధి పద్ధతుల విషయములో సహకారమున్నూ తమ తమ దేశాలలో ఆర్థిక ప్రణాళిక రచనలో కలిగిన అనుభవమున్నూ పరస్పరం అంద చేసుకుని భారత-జపాన్ దేశాల మధ్య సహకారము పెంపొందింప చేస్తుంది-

జపాన్ లో ఇటువంటిదే మరో సంఘము ఏర్పాటు అయింది- దీనికి ప్రొఫెసర్ ఇచిరో నకయామా అధ్యక్షులు, భారత-జపాన్ దేశాలలోగల ఈ రెండు సంఘాలు తరచు సంప్రదించుకొని భారత-జపాన్ దేశాల మధ్య వాణిజ్య ఆర్థికాభివృద్ధి విషయములో సహకారము ఇతోధికము కావడానికి కృషి చేస్తాయి.

.....

భద్రతామండలిలో కాశ్మీర్ సమస్యపై తీర్మానం

భారత దేశాన్నికించపరచుటకు అమెరికాయత్నం

న్యూయార్కు, జూన్ 3

భద్రతామండలిలో కాశ్మీర్ సమస్యపై ప్రతిపాదించుట కుద్దేశింపబడుచున్న తీర్మానవిషయమై ఫ్రాన్సు, లేక బ్రిటన్ లేక యితర దేశాల నుండి భారతదేశానికి బెడద యేమీ లేదని, ఉన్న చిక్కంతా అమెరికా నుండియేనని యిచట అభిజ్ఞవర్గాలు భావిస్తున్నవి.

అమెరికా తటస్థంగా యుంటానని అపుడపుడు హామీలిచ్చినా సోవియట్ వీటో నాకర్షించి భారతదేశాన్ని కించపరచుటకు ఒక తీర్మానాన్ని ప్రోత్సహించుచున్నదని లాబీవర్గాలు అంటున్నవి.

తటస్థంగా నుండదలచిన సమితి ప్రధాన కార్యదర్శి యుథాంటును కాశ్మీర్ వివాదంలోకి దింపుటకు, పాక్ కోరినట్లు మధ్యవర్తిత్వానికి అవకాశం కల్పించుటకు, గత తీర్మానాలను తిరిగి లేవనెత్తుటకు అమెరికా ఒక తీర్మానాన్ని ప్రోత్సహించుచున్నదట.

బెల్జియం, ఘనా, అరబ్ రిపబ్లిక్, చిలీ, వెనిజులా దేశాలు ప్రజాభిప్రాయ సేకరణ ప్రశ్నే లేదని అభిప్రాయపడుచున్నవి- కాశ్మీర్ వివాద పరిష్కారానికి పరస్పర సంప్రదింపులే శరణ్యమని ఆదేశాలు భావించుచున్నవి.

.....

పశ్చిమతీర రోడు

3వ ప్రణాళికాంతానికి పూర్తికానున్న వైనం

న్యూఢిల్లీ, జూన్ 3

మహారాష్ట్ర, మైసూర్, కేరళ రాష్ట్రాలగుండా పశ్చిమ తీర రోడ్డు మూడవ ప్రణాళికాంతానికి పూర్తి కావచ్చునని తెలిసింది. ఈరోడ్డు నిర్మాణం పూర్తిఅయినచో మహారాష్ట్రలోని పాన్వెల్ నుండి కేరళయందలి ఛాయలిపోతివరకు నిరాఘాటంగా రాకపోకలకు సౌకర్యం ఏర్పడుతుంది దీనిపొడవు 728 మైళ్ళు.

రు- 11 64కోట్లు ఖర్చు అగునట్టి యీరోడ్డును పై మూడు రాష్ట్రాలే నిర్మించాల్సి యుండింది. కాని రాష్ట్ర ప్రభుత్వాలు దీనిని చేట్టు జాలనందున కేంద్ర నిధులనుండి ఖర్చును భరించేందుకు 1955లో భారత ప్రభుత్వం నిర్ణయించింది.

.....

రూర్కేలాలో ఉత్పత్తి హెచ్చింపు

రూర్కేలా, జూన్ 3

మే నెలలో రూర్కేలాఉక్కుకర్మాగారంలో వివిధరకాల ఉక్కు ఇనుము ఉత్పత్తిలో కొత్తరికార్డు స్థాపించబడినది. మే నెలలో రు ర్కే ఇనుము 50 వేల టన్నులకు పెరిగింది.

జీడిమెట్లలో స్కౌటర్లకు శిక్షణ

హైదరాబాదు, జూన్ 3

మేడ్చెల్ తాలూకాలోని జీడిమెట్లగ్రామంలో యేర్పాటుచేసిన తెలంగాణకు చెందిన స్కౌట్లు గైడ్లశిక్షణా కేంద్రాన్ని రాష్ట్ర స్కౌట్సు స్టేట్ కమిషనర్ శ్రీ ఎస్. యం. హెచ్ నక్వీ గత నెల 31 న ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు వందమందికి పైగా స్కౌట్లు గైడర్లు, కమిషనర్లు పాల్గొన్నారు. డి. సి. సి. స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ శ్రీ సి ఎస్. మధూర్, డి. సి. సి. హెడ్ క్వార్టర్సు కమిషనర్-ట్రాగ్ శ్రీ సి హెచ్. శ్రీ సిద్ధాంతి మొదలైన అధికారులు శ్రీ నక్వీకి స్వాగతం చెప్పారు ప్రారంభోత్సవానంతరం అహూతులకు అతిథులకు అల్పాహారవిందు చేయబడినది.

హిమాలయా ఉడ్‌బాడ్జి స్కౌట్ల యూనియన్ క్యాంపు గత నెల 28 నుంచి 30 వ తేదీవరకు జీడిమెట్ల గ్రామంలో శ్రీ ఎస్. యం. హెచ్. నక్వీ ఆధ్వర్యాన నిర్వహించబడినది. ఈ శిబిరంలో 72మంది పాల్గొన్నారు. కుమారి డి. ఎస్. లతవాలా శిబిరంలో శిక్షణ పొందినవారికి సర్టిఫికెట్లు బహూకరించారు. శ్రీ సి. హెచ్. శ్రీ సిద్ధాంతి వందనసమర్పణతో శిబిరం ముగిసింది.

—....

కార్పొరేషన్ గ్రాంట్లకు దరఖాస్తులు పంపేగడువు పొడిగింపు

హైదరాబాద్, జూన్ 3

నగరంలోని గ్రంథాలయాలు పఠన మందిరాలు కార్పొరేషన్ గ్రాంట్ల కొరకు దరఖాస్తులు పెట్టుకొనుటకై నిర్ణయించిన గడువు తేదీని యీనెల 15 వ తేదీకి పొడిగిస్తూ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కాబాపక టన చేసింది. దరఖాస్తు పత్రాలు తదితర వివరాలు హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీకమిషనర్ వద్ద లభించగలవని ప్రకటనలో తెలుపబడినది.

.....

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి వార్షికసభలు

హైదరాబాదు, జూన్ 3

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి వార్షికసభలు యీనెల 9,10, 11 తేదీలలో ఉప్పుగూడ బిలాల్ రోడ్డులోని భవన్ శిరోమణి శ్రీ రామకృష్ణ భవనంలో విజయవాడలోని శ్రీ రామమోహన ఆయుర్వేద ధర్మవైద్యశాల ప్రధాన చికిత్సకులు ఆయుర్వేద విశారద శ్రీమాన్ చక్రవర్తుల నరసింహశాస్త్రులవారిఅధ్యక్షతనజరుగుతాయి. రాజవైద్య కె- రామేశ్వరరావు అధ్యక్షతన యేర్పడ్డ ఆహ్వాన సంఘం మహాసభ యేర్పాట్లను చురుకుగా సాగిస్తున్నది.

.....

మహబూబ్‌నగర్‌లో ఇన్‌కంటాక్సు ఆఫీసు

మహబూబ్‌నగర్, జూన్ 3

జిల్లాలో ఆదాయంపన్ను చెల్లింపుదార్ల సౌకర్యార్థం మహబూబ్‌నగర్‌లో కొత్తగా నెలకొల్పబడ్డ ఇన్‌కంటాక్సు ఆఫీసు యీనెల 1వ తేదీనుంచి పనిచేయట మారంభించింది ఈ కార్యాలయ ప్రారంభోత్సవానికి స్థానిక ప్రభుత్వాధికారులు, పాలమూరంగానికి చెందిన ప్రముఖులు హాజరైనారు- ఇన్‌కంటాక్స్ ఇన్స్పెక్టింగ్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ సి. రాజగోపాలన్ నాయర్ (హైదరాబాదు) ఇన్‌కంటాక్సు ఆఫీసర్ శ్రీ ఎం.రుస్తుం అలీ ప్రభృతులు అతిథులకు ఆహూతులకు స్వాగతం చెప్పారు.

—....

గోవాకు వి. పి. తపాలు జూన్ 1 నుంచి ప్రారంభం

న్యూఢిల్లీ, జూన్ 3

భారత దేశములోని ఇతర ప్రాంతాలనుంచి గోవాకు గోవా నుంచి ఇతర ప్రాంతాలకు వి. పి. తపాలు సర్వీసు 1962 జూన్ 1వ తేదీ నుంచి ప్రారంభమైంది. ఇప్పటివరకు ఉత్తరాలు మాత్రమే పంపుకున్నారు పార్సెళ్ళు స్వీకరించడం లేదు దేశంలోని తపాలా సర్వీసు విషయంలో వర్తించే షరతులు, నిబంధనలే ఈ సర్వీసుకుకూడా వర్తిస్తాయి.

—....

టిబెట్‌లోని భారత వాణిజ్య కార్యాలయాలు

మూసివేతకు నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 3

ఇండియా-చైనాలమధ్య టిబెట్‌తో వాణిజ్యం గూర్చి 8 సంవత్సరాల పాటు అమలులోగల ఒప్పందపు కాలపరిమితి ముగియడంతో ఉభయదేశాలు తమ వాణిజ్య కార్యాలయాల మూసివేసుకుంటున్నాయి.

భారతప్రేడ్ ఏజెన్సీలు యాటుంగ్ గ్యాన్‌ట్సు, గార్టాక్‌లో నున్నాయి. చైనా ట్రేడ్ ఏజెన్సీలు కాలింపాంగ్ కలకత్తా, ఢిల్లీలో ఉన్నాయి-

ఆయుర్వేద ఔషధ విజ్ఞానకోశకమిటీ

త్వరలో యేర్పాటు చేయబడగలదని కేంద్రారోగ్య మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 3

ఆయుర్వేద ఔషధముల విజ్ఞానకోశ కమిటీ నొకదానిని త్వరలో ప్రభుత్వం యేర్పాటు చేయగలదని కేంద్ర ఆరోగ్య మంత్రిణి డా॥ సుశీలా నయ్యర్ నిన్న యిచట తెలిపింది.

కమిటీ ఒక గ్రంథాన్ని రెండు సంపుటాల్లో తయారు చేస్తుంది. ఒక దానిలో ఒక్కొక్క ఔషధాన్ని గూర్చి, రెండవ దానిలో మిశ్రమ ఔషధాలను గూర్చి వివరించుట జరుగును.

ఆయుర్వేద దేశీయ ఔషధాల పరిశోధక కేంద్ర కౌన్సిల్ సమావేశం డా॥ నయ్యర్ ఉపన్యసిస్తూ పై అంశాన్ని వెల్లడించింది. ఈ సమావేశం ఆరోగ్య ఉపమంత్రి డా॥ డి. ఎస్. రాజు అధ్యక్షతన జరిగింది.

కొన్ని ప్రత్యేక ఆయుర్వేద కళాశాలలందు ఔషధాల పరిశోధనలు కూడ 3 వ పంచవర్షప్రణాళిక కాలములో ప్రారంభించబడునని డా॥ నయ్యర్ తెలియజేసింది. కొన్ని వైద్య కళాశాలలందు ఆయుర్వేద పీఠాలను నెలకొల్పుటకు గూడ ఆమె సుముఖతను వెల్లడిస్తూ అందువల్ల ఆయుర్వేదానికి ఆలోపతి వైద్య విధానంతో సమాన స్థాయి లభించగలదన్నారు.

...—

జాతీయసమైక్యతసభలు

ప్రధాని అధ్యక్షతన ప్రారంభం

న్యూఢిల్లీ జూన్ 3

ప్రధాని నెహ్రూ అధ్యక్షతన జాతీయ సమైక్యతాసభ తొలి సమావేశము నిన్న ఇక్కడ ప్రారంభమైంది.

సభ్యుల ఆహ్వానిస్తూ ప్రధాని నెహ్రూ చేసిన ప్రసంగంలో ఈ మధ్య జరిగిన జనరల్ ఎన్నికల పరిస్థితిని పరిశీలించారు. ఎన్నికల జాబితాలు కోరబడుతుంటాయి. జాతీయ సమైక్యతాభావాలకు అనుగుణముగా లేవని ఎన్నికలప్పుడు చిచ్చిన్నకర శక్తులకు ప్రోత్సాహము లభించిందని కావున అట్టి అసభ్యవాల దృష్ట్యా జాతీయ సమైక్యతా సమస్యను ఎదుర్కొనవలసిన్నారు.

ప్రధాని ప్రసంగానంతరము ఈ సభకు హాజరయిన 87 గురిలో 18 మంది జాతీయ సమైక్యతకు సంబంధించిన వివిధఅంశాలపై మాట్లాడారు డాక్టరు సి-వి- రామస్వామి అయ్యర్ అధ్యక్షతన నిన్నటి సమావేశములో రెండు కమిటీలు ప్రాంతీయతత్వం మతపాక్షికతల పరిశీలించి రిపోర్టుల సిద్ధము చేయడానికి నియమింపబడినది.

.....

భారతదేశం సాధిస్తున్న అభివృద్ధి

అమెరికా అసిస్టెంట్ కార్యదర్శి ప్రశంస

న్యూయార్క్, జూన్ 3

భారతదేశము మంచి అభివృద్ధిని సాధిస్తున్నదని అమెరికా విదేశీయాంగ దూరప్రాచ్య దేశాల అసిస్టెంటుకార్యదర్శి అవెరెల్ హ్యారిమ్యాన్ మెచ్చుకున్నారు.

దూరప్రాచ్యంలో సమితివిలేఖరుల పరిస్థితులను సమీక్షిస్తూ భారతదేశం పాటలేనివని చేసిందని, గొప్పజనాభాగల దానికి పెక్కు సమస్యలున్నవని అయినా అది సాధిస్తున్న అభివృద్ధి అసామాన్యమైనదని ఆయనచెప్పారు.

ఒక విలేఖరి ప్రశ్నకు సమాధానమిస్తూ భారతీయులు భారతదేశాన్ని మంచి అభివృద్ధిలోకి తెచ్చేందుకు దృఢ సంకల్పులై యున్నారని భారతీయ పౌరునిగా యుండుటకు నేనెంతో ఆనందిస్తానని ఆయన తెలిపారు.

—....

ఇండియా పాకిస్తాన్ వాణిజ్య ఒప్పందం

న్యూఢిల్లీ, జూన్ 3

పాకిస్తాన్ నుండి రు. 5 కోట్ల విలువచేసే లక్ష బేళ్ళ ప్రత్తిని భారతదేశం దిగుమతి చేసుకుంటుంది. నెలకు 1.5లక్షల టన్నుల బొగ్గును పన్నెండు నెలలపాటు సరఫరా చేస్తుంది.

పాకిస్తాన్ బొగ్గుధరను స్టెర్లింగ్‌లలో చెల్లిస్తుంది. భారత దేశం లాభకరమైన ప్రత్తికి రు 2.1కోట్ల భారతవాణిలోను మిగతాది స్టెర్లింగ్‌లలోను చెల్లిస్తుంది. ఉభయదేశాలమధ్య పరిమిత చెల్లింపు ఏర్పాటు క్రింద రు. 4.05 కోట్ల నరుకులు రానున్న పన్నెండు నెలల్లో మార్పుకోబడుతవి.

పాకిస్తానల్ అసెంబ్లీకి ఎన్నికయిన మహిళలు

ఆరుగురూ విధవలేనని ఎన్నికలకమిషన్ వెల్లడి

కరాచి, జూన్ 3

తూర్పు, పశ్చిమ పాకిస్తాన్ నుండి పాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీకి ఎన్నుకోబడిన మహిళలుఆరుగురువిధవలే. మహిళలకు ప్రత్యేకించబడిన 6 స్థానాల ఫలితాలను ప్రకటిస్తూ ఎన్నికల సంఘం యీ విషయాన్ని వెల్లడించింది.

...—

డా॥ ప్రసాద్‌కు మొదటి పింఛను

పాట్నా, జూన్ 3

మాజీ రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ మొట్టమొదటి పింఛను ఫారంపై నిన్న సంతకం చేశారు. పాట్నాజిల్లా మెజిస్ట్రేట్ శ్రీ బాల్ రాంసింగ్, ట్రెజరీ అధికారి నిన్న ఉదయం సదాఖత్ ఆశ్రమానికి వెళ్ళి పింఛనును తీసుకొనువిధానాన్ని డా॥ ప్రసాద్‌కు వివరించారు.

.....

విమానరవాణా సర్వీసు

హైదరాబాద్, జూన్ 3

1947వ సంవత్సరం పారిశ్రామిక వివాదాలచట్టం అమలుకయి అంధ్రప్రదేశ్ రాష్ట్రంలోవిమానరవాణాసర్వీసును ప్రజోపయోగమైన సర్వీసుగా 1962 జూన్ 2వతేదీ నుంచి మరొక ఆరునెలలపాటు పొడిగిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

—...

శ్రీ డి. సంజీవయ్య మంత్రివర్గంలో చేరనున్నట్లువార్త

హైదరాబాద్, జూన్ 3

శ్రీ డి. సంజీవయ్య మొన్నముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డిని గ్రీన్‌లాండ్స్‌లో కలిశారు. సోమవారం వాడు సంజీవయ్య ఢిల్లీవెళ్తారు. రాజకీయవర్గాలు సంజీవయ్య రాష్ట్ర మంత్రివర్గంలో చేరే అవకాశాలున్నాయని ఊహాగానాల చేస్తున్నాయి.

.....

దక్షిణ భారతంలో నూనెశుద్ధి కర్మాగారం

నెలకొల్పే అవకాశాలు గురించి రాష్ట్ర అధికారులతో పెట్రోలియం ప్రతినిధుల చర్చలు

మద్రాసు, జూన్ 3

దక్షిణ భారతంలో నూనెశుద్ధి కర్మాగారం నెలకొల్పుటకై తగు పరిశీలన జరుపుటకై యిద్దరు సభ్యులు గల అధికారుల బృందం దక్షిణ రాష్ట్రాలలో పర్యటిస్తూ మొన్న హైదరాబాదు నుంచి యిక్కడకు వచ్చింది-

ఈ అధికారుల బృందంలో ఫ్రెంచి పెట్రోలియం ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన ఆర్- బిశార్టు, భారత పెట్రోలియం ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన డా॥ కె-కె- భట్టాచార్య కలరు- వీరుభయులను యీ కార్యక్రమం నిర్వహించుటకు భారత ప్రభుత్వం నియోగించింది

తాము ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించిన సమయంలో ఆంధ్రమంత్రులతోను ఈ రాష్ట్ర పరిశ్రమల శాఖాధికారులతోను యీ అంశంపై సంప్రదింపులు జరిపామని మైసూరు. కేరళ రాష్ట్రాలకు తర్వాత వెళ్ళగలమని డా॥ భట్టాచార్య పత్రికా విలేఖరులకు చెప్పారు.

బిశార్టు, డా॥ భట్టాచార్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ అధికారులతోను, రాష్ట్ర వాణిజ్య పరిశ్రమల సమాఖ్యప్రతినిధులతోను రాష్ట్రంలో నూనెశుద్ధి కర్మాగారం నెలకొల్పే విషయమై రెండురోజులు సంప్రదింపులు జరిపి నిన్న మద్రాసుకు వెళ్ళారు- ఈ సందర్భంలో మరో నిపుణుల సమూహం కేరళ మైసూరు రాష్ట్రాలను సందర్శిస్తుంది.

దక్షిణ రాష్ట్రాలకు చెందిన ఒక ప్రాంతంలో నూనె శుద్ధికర్మాగారం నెలకొల్పే అవకాశాలను యీ సంఘాలు పరిశీలిస్తాయి-

—...

జామ్‌నగర్ మునిసిపాలిటీ

జామ్‌నగర్, జూన్ 3

ఈనెల 19 న జరుగనున్న జామ్‌నగర్ మునిసిపల్ ఎన్నికలకు 208 మంది అభ్యర్థులు నామినేషన్ల దాఖలు చేశారు.

రైతులకు తెలియకుండానే వారిపేరిట తకావీఅప్పులు

గ్రామాలలో బకాయి వసూళ్ళసమయంలో బయటపడుతున్న వ్యవహారాలు

(మా ప్రత్యేక విలేఖరి)

జోగిపేట, జూన్ 3

అందోలు తాలూకాలో తకావీ వసూళ్ళ గురించి తహసీలుదారు బకాయలు కట్టిన రైతులకు వేలం నోటీసులు పంపుచు ఉన్నారు. పెద్దాపురం గ్రామములో కొన్ని పశువులను వేలము చేయించినట్లు వార్త అందినది. కొందరు రైతులు బకాయలు కట్టక గ్రామాలను విడిచిపెట్టి వెళ్ళిపోయినారట. చింతకుంట అనే గ్రామములో పట్వారీ అమాయక రైతుల భూముల పెంబర్లు మరికొన్ని అప్పులు తీసుకున్నారు. ఆ పట్వారికూడ మరణించినాడు. ఇటువంటి అక్రమ చర్యలు అనేక స్థలములయందు జరిగినట్లు తెలుస్తున్నది. ఈ తాలూకాలో గత సంవత్సరం వర్షాలుపడక పంటలు చెడిపోయినాయి. ఈ సంవత్సరం వడగండ్ల వానలచే వరి మరియు మెట్టపంటలు నష్టమయిన విషయము అందరు ఎరిగినదే.

ప్రభుత్వము పైపరిస్థితి దృష్ట్యా రైతులకు సంవత్సరములో కిస్తులవారిగా చెల్లించునట్లు చూడవలయునని తాలూకాప్రజలు కోరుచున్నారు.

.....

లండన్, ఎడింబరో ఎక్స్‌ప్రెస్‌కు ప్రమాదం

ముగ్గురిమరణం, 78 మందికి గాయాలు

లింకోలన్ ఇంగ్లాండ్, జూన్ 3

లండన్‌నుండి ఎడింబరోకు వెళ్ళుచున్న రాత్రి ఎక్స్‌ప్రెస్ రైలు శనివారపు మధ్యరాత్రి తర్వాత పట్టాలు తప్పి పరిమాణానికి గురి అయినందున ముగ్గురు మరణించారని, 78 గురు గాయపడ్డారని బ్రిటన్ రైల్వే అధికారి తెలియజేశాడు.

ఒక్కటి తప్ప ప్రయాణీకులతో కూడిన అన్నిబోగీలు పట్టాలు తప్పినవట- కన్సర్ట్ వేటర్ పార్టమెంటు సభ్యుని వివాహానికి పాల్గొని తిరిగి వస్తున్న స్కాట్ పార్లమెంటు సభ్యులు 80 మందికూడ ఎక్స్‌ప్రెస్‌లో నున్నారట.

.....

పోర్చుగీసు సైనికులతో పోరాడుటకు గెరిల్లాలు

244 గురితో అంగోలా జాతీయ నాయకుడు లియోపాల్డువిల్ రాక

లియోపాల్డ్‌విల్, జూన్ 3

అంగోలా జాతీయ నాయకుడు హెరాల్డు రాబర్ టో 244 గురు అంగోలా గెరిల్లాలతో ట్యునీషియా నుండి యిచటికి తిరిగివచ్చాడు-

అంగోలాలోని పోర్చుగీసు సైనికులకు వ్యతిరేకంగా తన తిరుగుబాటు సైనికులకు యీ గెరిల్లాలు నాయకత్వం వహిస్తారట.

ట్యునిస్‌లో అల్జీరియా విమోచన ఫ్రంటు సైనికులతో గెరిల్లా యుద్ధంలో పై 244 గురు 8 మాసాలు శిక్షణ పొందారు-

—...

సముద్రగర్భంలోనుండి క్షిపణి ప్రయోగం

3వ పర్యాయం కూడాఅమెరికా విజయం

కేప్‌కెనావరల్ ఫ్లారిడా, జూన్ 3

అమెరికా నౌకాసేనకు చెందిన పోలారిస్ అట్లాంటిక్ సముద్రతీరానికి సుదూరాన కేప్‌కెనావరల్ దగ్గర 90 అడుగులలోతు సముద్రం నుండి "పోలారిస్" క్షిపణిని 15 వందలమైళ్ళ దెస్తుకు విజయవంతంగా ప్రయోగించగలిగింది. "థామస్ ఎడిసన్" అను సబ్‌మెరైన్ ప్రయోగించిన ఈ క్షిపణి ఉద్దేశించిన స్థలానికి సమీపంలో పడిందట. నీరు లోభాగంనుండి క్షిపణిని ప్రయోగించుట యిది మూడవ పర్యాయం.

.....

టర్కీ ప్రధానిగా ఇనోను నియామకం

అంకారా, జూన్ 3

ఇస్మెట్ ఇనోనును ప్రధాన మంత్రిగా ప్రెసిడెంట్ గుర్సెల్ నియమించారని వేడివట ప్రకటించబడింది.

ప్రెసిడెంట్ భవనంల

రేడియో వార్తలు

హైదరాబాదు-ఎ

405.4 మీ (740 కిలోసై)

జూన్ 5 మంగళవారం

ఉ॥ 6-30 సుప్రభాత్. 6-35 భక్తి రంజని. 6-55 కార్యక్రమవివరణ, 7-00 తె-వా. 7-15 సంగీత శిక్షణ, 7-30 విజయవాడ వలె. 8-00 ఆం-వా. 8-15 హిం-వా, 8-30 శంకరరావు: సితార్, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 బనిశటాచార్య: గిత్, శఖన్. 1-15 తె- ఎమ్- బేగ్: తుమ్రీ. దాదా, 1-30 వాద్యగోష్ఠి. 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ వి వలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ వి వలె, 2-30 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక వార్తలు, 6-05 ప్రాంతీయ వార్తలు. 6-15 సాహిత్యనందిని (విజయవాడ నుండి రిలే). 6-30 నగరవాణి, 7-00 తె-వా, 7-15 కన్నడ శ్రోతలకు. 7-30 క్రీడా సమీక్ష, 7-45 రేడియో వార్తావాహిని, 8-00 ప్రసంగము (ఉర్దూ), 8-10 విరామ సంగీతం, 8-15 పరిచయ పత్రిక: శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8-30 శ్రుతిమత సంగీత మాగజైన్ కార్యక్రమము సమర్పణ: 8-55 ఢిల్లీనుండి రిలే, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 హిందూస్థానీ సంగీత కచేరీ (బొంబాయి నుండి రిలే). 11-00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

60.12 మీ (4990 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

6-00 హైదరాబాదు ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాదు ఎ వలె, 2-00 వి. లక్ష్మి. 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎ వలె, 6-30 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల రేడియో గోష్ఠి. 7-45 హైదరాబాద్ ఎ వలె. 8-00 లయచిత్రం: రూపకశాళం, 8-15 హైదరాబాద్ ఎ వలె, 9-15 వి. లక్ష్మి. 9-30 హరికథ (విజయవాడ నుండి రిలే), 10-30 హైదరాబాద్ ఎ వలె, 11-00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం. 6-35 భక్తి రంజని: 6-55 ప్రసార విశేషాలు. 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 సుగంధా రామన్, శకుంతలా రామన్, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము హైదరాబాద్ నుండి రిలే). 1-00 పేరంటం. 1-30 గీతమంజరి. 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక వార్తలు. 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సాహిత్య నందిని, 6-30 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-45 రేడియో వార్తావాహిని (హైదరాబాద్ నుండి రిలే), 8-00 సుగంధా రామన్. శకుంతలా రామన్, 8-30 ఉభయకుశలోపరి - శ్రోతల ఉత్తరాలకు జవాబులు. 8-45 ఫిల్మ్ సంగీతము, 8-55 ఢిల్లీనుండి రిలే, 9-00 అం-వా, 9-15 వాద్యసంగీతము, 9-30 ద్రౌపది మానసంరక్షణం హరికథ చిట్యాల ఆంజనేయ భాగవతర్. 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

శ్రీ గోపాల కృష్ణన్

బొంబాయి, జూన్ 3

ఇటీవలివరకు లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ చైర్మనుగా పనిచేసిన శ్రీ పి-ఎ- గోపాల కృష్ణన్ ప్రభుత్వ నిర్వహణలో ఉన్న ఇండియన్ ఆయిల్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టరుగా నిన్న బాధ్యత తీసుకున్నారు-

గోలకొండ పత్రికకు హరిజన ప్రముఖుని నివాళి

శైలపుష్కరోత్సవ సందర్భంలో

హైద్రాబాదు, జూన్ 3

గోలకొండ పత్రికకు శైలపుష్కరోత్సవ సందర్భంలో ప్రచురించబడిన ప్రత్యేకసంచికకు ప్రముఖ హరిజన నాయకులు శ్రీ అరిగె రామస్వామి దిగువ శుభాకాంక్షలు అందజేశారు.

"ఈ పత్రిక పుట్టుకనుంచి చేస్తున్న బహుముఖ సేవ వర్ణనాతీతం. దీని గురించి యీ సమయంలో ప్రత్యేకించి చెప్పవలసిన పనిలేదు. హైద్రాబాదు నుంచి వెలువడే పత్రికలలో యిది మొట్టమొదటిది. నాటి దీని సంపాదకులు కీ. శే. సురవరం ప్రతాపరెడ్డి హరిజనశాఖ అధ్యక్షులుగావుండి హరిజనుల స్థితిగతులను మెరుగుపరుచుటకు యెనలేని సేవచేశారు. హరిజనులకు లాభం చేకూర్చుటకై గోలకొండ పత్రికను అన్నివిధముల వినియోగించారు. ఈ పత్రిక హరిజనులకు చేసిన కృషి చిరస్మరణీయమని చెప్పగలను. హరిజనుల తరపున గోలకొండ పత్రికకు నివాళులర్పిస్తున్నాను."

రాకపోకలు

పరిశ్రమలమంత్రి డా॥ ఎం. ఎస్. లక్ష్మీనర్సయ్య జూన్ 8 వ తేదీ ఉదయము 6 గంటలకు అల్వాల్ నుంచి కరీంనగర్‌కు రైలుదేరెళ్ళి లక్సెట్టిపేట, కాగజ్‌నగర్, బెల్లంపల్లి, ఆసిఫాబాద్, చెన్నూరు, మంచిర్యాల, ఖానాపూర్, మధోలు, కైస్, నిర్మల్, ఇచ్చోడ, బోధ్, ఆదిలాబాద్‌లలో పర్యటించి జూన్ 11 వ తేదీ మధ్యాహ్నం 1-00 గంటకు అల్వాల్ తిరిగివస్తారు.

జనగామ హమాలీల సమ్మె

హైద్రాబాద్, జూన్ 3

జనగామ మార్కెట్ హమాలీలు తమ కూలీ ధాన్యము రూపములో ఇవ్వాలని కోరుతూ నిన్నటి నుండి సమ్మె చేస్తున్నారు.

భారతీయ విద్యాసంస్థకు ప్రపంచ వైజ్ఞానిక సంస్థ ఫెలోషిప్

న్యూఢిల్లీ, జూన్ 3

థాయిలాండ్ ప్రభుత్వం యిచ్చే ప్రపంచ విద్యా వైజ్ఞానిక సంస్థ శాలూకు ఫెలోషిప్ నిమిత్తం శ్రీ హెచ్-ఎన్- సజ్నానీని ఎంచుకున్నారు- ఆయన చిత్రలేఖనంలో పరిశోధన చేస్తారు-

ఈ స్కాలర్ షిప్పులు ఫెలోషిప్పుల పథకాన్ని కేంద్ర శాస్త్ర పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ నిర్వహిస్తున్నది-

జీపు ప్రమాదంలో 7 యేండ్ల బాలునికి తీవ్రమైన గాయాలు

(మా విలేఖరి)

సంగారెడ్డి, జూన్ 3

హైద్రాబాద్ నుంచి నారాయణ ఖేడ్ వెళ్ళు బస్సునుంచి సంగారెడ్డి కలెక్టర్ ఆఫీసు దగ్గర దిగి రోడ్డు క్రాసుచేయుచున్న 7 సంవత్సరముల బాలుడు జీపు ప్రమాదానికి గురిఅయినాడు. వెంటనే స్పృహ కూడ కోల్పోయినాడు. స్థానిక ఆస్పత్రిలో చేర్చారు. డాక్టర్ రిపోర్టు ప్రకారము తీవ్రమయిన ప్రమాదమని తెలిసినది

నగర వార్తలు

నడివీధిలో చోరీ

నల్లకుంటలోని జ్వరాల ఆస్పత్రి వీధిలో ఒక గుర్తుతెలియనివ్యక్తి నగరానికి కొత్తగావచ్చిన అసామి వద్దవున్న బంగారు గొలుసును గతనెల 31 న కాజేశాడని తెలుస్తున్నది. నగరానికి వచ్చినవాని వెనుకగా ఈ గుర్తుతెలియనివ్యక్తి వెళ్ళి గొలుసు అపహరించినట్లు చెప్పబడుచున్నది. యీ చోరీనిగురించి పోలీసుదర్యాప్తు సాగుచున్నది.

ఛత్తాబజార్ రోడ్డుపై ఒకవైపు రహదారి

ఛత్తాబజార్ రోడ్డులో ఉదయం 9 గంటలనుంచి సాయంత్రం 6 గంటల వరకు ఒకవైపు రహదారి వద్దతి అనులో ఉంటుందని హైద్రాబాద్ సిటీ పోలీసు కమిషనర్ 9-9-1957 న చేసిన ప్రకటనకు సవరణగా యీ ఒకవైపు రహదారి వద్దతి రద్దీగాఉండే సమయాలలో అంటే ఉదయం 9-30 గంటల నుంచి 11-30 గంటలవరకు, సాయంత్రము 4 గంటలనుంచి 6 గంటలవరకు మాత్రమే అమలులోఉంటుందని ప్రకటిస్తున్నారు. ఈ నిర్ణీత సమయాలలో లక్కడ్‌కోటి అడ్డరోడ్ల వైపునుంచి చట్టాబజార్ రోడ్డువైపునకు వెళ్ళడిగా పోయే ట్రాఫిక్ అనుమతింపబడదు.

అవినీతి నిరోధక చట్టంకింద అరెస్టు

సయ్యద్ వీస్ అహ్మద్ అనే ఒక ట్రాఫిక్ పోలీసు యిన్స్పెక్టర్ డి. రాజ్ రెడ్డివద్ద రూ 55 లు లంచం తీసుకొనుచుండగా అవినీతి నిరోధకశాఖ సిబ్బంది నిన్న అరెస్టుచేసి వాని వద్ద ఉన్న లంచం సొమ్మును స్వాధీనం చేసుకొన్నది. అరెస్టుఅయిన ట్రాఫిక్ పోలీసు ఇన్స్పెక్టర్ తర్వాత బెయిలుపై విడుదలైనాడు.

"చైనా టుడే" పత్రిక 16 వ సంచికగూడ జప్తు

న్యూఢిల్లీ, జూన్ 3

1961 ఏప్రిల్ 21 వ తేదీతో ప్రచురించబడిన "చైనాటుడే" 16 వ సంచికను గూడ భారత ప్రభుత్వం జప్తు చేసింది. భారత రక్షణకు, ప్రయోజనాలకు భంగకరమైన ఒకవ్యాసం యిందు ప్రచురింపబడినందున జప్తు చేయుట జరిగింది.

రొడేషియా సమాఖ్యను రద్దుపరచాలి

19 ఆఫ్రికాదేశాల విదేశీయాంగ మంత్రుల తీర్మానం

లాగోస్, జూన్ 3

19 ఆఫ్రికాదేశాల విదేశీయాంగ మంత్రుల సమావేశం నిన్న ఇచట ముగిసింది. రొడేషియా సమాఖ్యను రద్దుచేయాలని ఈ సమావేశం తీర్మానించింది ఈ విషయాన్ని గూర్చి బహ్మ రాజ్యసమితి సర్వసత్య సమావేశంలో చర్చించేయాలని గూడ సమావేశము నిర్ణయించింది.

సమాఖ్యను రద్దుచేయుమని బ్రిటన్ కోరాలని తమతమ ప్రభుత్వాలకు నచ్చచెప్పుట కా విదేశీయాంగ మంత్రులు తీర్మానించారు-

విదేశీ యెగుమతిలో ప్రభుత్వం నష్టం కలుగనీయదు

కేంద్రమంత్రి శ్రీ మనుభాయి షా హామీ

బొంబాయి, జూన్ 3

ఎగుమతిదారులు కెవ్వరికీ ఈ దేశం నష్టం కలుగనీయదని, సహాయ మవసరమైనపుడు ప్రభుత్వం వారి కండగా నుండగలదని భారత యెగుమతి దారులకు కేంద్ర అంతర్జాతీయ వాణిజ్యమంత్రి శ్రీ మనుభాయి షా హామీ యిచ్చారు

యెగుమతి వ్యాపారంవల్ల హెచ్చు లాభాల వాంఛగూడదని, కొంత కాలంపాటు అట్టి ఆశలేకుండా యెగుమతి వ్యాపారాభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు-

వ్యాపారుల్లో సాంఘిక చైతన్యాన్ని కల్పించి యితరులతోపాటు త్యాగంచేస్తూ జాతి లాభానికి పాటుపడేట్లు చేయాలను వుద్దేశంతో ప్రభుత్వం ఉత్పత్తి సరుకులపై ధరల కంట్రోలును విధించదలచలేదని కేంద్ర మంత్రి తెలిపారు-

ప్రకటనలకు అధికంగా ఖర్చుపెట్టక విదేశాలతో యెక్కువ సంబంధాలు నెలకొల్పుకోవాలని, అందువల్ల విదేశాలకు భారత సరుకులను హెచ్చుగా యెగుమతి చేయవచ్చని శ్రీ షా సూచించారు-

గత సాయంత్రం శ్రీమహామాయి షా వాణిజ్య, పారిశ్రామిక పబ్లిసిటీస్ అసోసియేషన్ ప్రభుత్వ కౌన్సిల్‌లో ప్రసంగిస్తూ పైవిధంగా చెప్పారు-

అంతకు ముందు సంఘాధ్యక్షులు స్వాగతం చెబుతూ సంఘ మెదుర్కొనుచున్న చిక్కులను విశదీకరించారు.

నేపాల్‌కు నూతన రాజ్యాంగం

మహేంద్ర రాజుకు ముసాయిదా సమర్పణ

ఖట్మండు, జూన్ 3

గత మే 8 వ తేదీన నేపాల్ మహారాజు మహేంద్ర యే ర్పాటు చేసిన రాజ్యాంగకమిటీ 22 రోజుల్లో ముసాయిదాను సిద్ధపరచి ఆయనకు సమర్పించింది- నూతన రాజ్యాంగం 8 యేండ్లనుండి అమల్లో వున్న రాజ్యాంగంస్థానే తక్కలో అమలు లోకి తేబడును-

జూన్ 26 న మహేంద్ర విజ్ఞుల సమావేశాన్నొకటి యేర్పాటు చేయ మన్నారని అట్టిసమావేశం యే అంశాన్నైనా చర్చించగలదని, 5 రోజుల పాటు సమావేశం జరుగుతుందని నేపాల్ రేడియో ప్రకటించింది-

బరోడాలో రెండవ తపాలా శిక్షణ కేంద్రం

యేర్పాటుకై ప్రయత్నం

న్యూఢిల్లీ, జూన్ 3

బరోడాలో ఒక మాతన తపాలా శిక్షణకేంద్రం యేర్పాటు చేయబడుచున్నది. దేశంలో యిది రెండవకేంద్ర శిక్షణకేంద్రం కాగలదు. మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్‌తో కూడిన సర్కిల్ పోస్టల్, రైల్వే, మెయిల్ సర్వీసుకై శిక్షణ నిస్తుంది. సహారన్‌పూర్‌లోని కేంద్రంవలెనే యిదిగూడ నిర్వహింపబడును. సహారన్‌పూర్ కేంద్రం 1951 లో ప్రారంభింపబడింది బరోడా కేంద్రాన్ని యేర్పాటు చేయుటకు ప్రత్యేకాధికారిగా శ్రీ ఎన్- పి- తిర్కర్ నియమింపబడ్డారు.

మన్నూరు పంచాయతి సమితి అధ్యక్షుని ఎన్నిక

అచ్చంపేట, జూన్ 3

అచ్చంపేట తాలూకాలోని మన్నూరు పంచాయతి సమితి యొక్క అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికలు 31-5-62 న అమ్రాబాదులో జరిగినవి. శ్రీ వి. రామాచారి అధ్యక్షులుగను, శ్రీ వి. పరశురాములు ఉపాధ్యక్షులుగను ఎన్నికయ్యారు ఎన్నికల అనంతరము అధ్యక్ష ఉపాధ్యక్షులను స్థానిక వర్తకులు యితరప్రముఖులు గొప్ప ఉత్సాహముతో ఊరేగించారు.

పాక్ దినపత్రిక డాన్ ప్రగల్భాలు

భారతదేశం యుద్ధాన్ని కోరితే తామూ సిద్ధమేనని బెదిరింపు

కరాచి, జూన్ 3

"భారతదేశం యుద్ధాన్ని కోరితే యుద్ధానికి సిద్ధమే ఒకవేళలాహోర్ దగ్గర, లేక కరాచీపై బాంబులు వేసిన బొంబాయి; అహమదాబాదు, అమృత్‌సర్, ఢిల్లీ నేలమట్టమౌతాయి" అని పాక్ దినపత్రిక "డాన్" సంపాదకీయంలో భారతదేశాన్ని బెదిరించింది.

భారత-పాక్ యుద్ధమేవస్తే దాని పరిణామాలను గూర్చి 2 శాలాల సంపాదకీయంలో కరాచీకి సహాయ, స్నేహాలు యెవరి నుండి వచ్చినా అంగీకరించాల్సిందేనని పేర్కొన్నది.

చైనా ప్రస్తావనతెచ్చి సెంటో సీటో ఒడంబడికలు ప్రస్తుతం నామమాత్రం వలిష్టంగానున్నవని, తమ స్నేహ రాజ్యాలకు గిట్టకపోయినా పాక్ మాతన స్నేహాలను సృష్టించుకోవాలని సంపాదకీయంలో కోరనైనది.

ఒక ఉర్దూ దైనిక పత్రిక "ఐంగ్" యిలాగే సంపాదకీయంవ్రాస్తూసీటో, సెంటో కూటమి బలహీనపడినందున చైనాతో పాకిస్తాన్ రక్షణ సంధిని కుదుర్చుకోవాలని కోరింది.

విదేశీ వ్యవహారాలలో ప్రభుత్వాధికారుల అభిప్రాయాలను ప్రస్ఫుటం చేయునని పేరుబడిన "డాన్" పత్రిక యెన్ని నష్టాలు కలిగివాసరే కాశ్మీర్ సమస్యను తేల్చుకోవాలని కోరింది.

అమెరికన్ వ్యవసాయ నిపుణుడు ఎరల్ ఇర్విన్ బేకన్

విజయవాడలో ప్యాకేజి ప్లాను సలహాదారుగా రాగలరట

మద్రాసు, జూన్ 3

సామాజికాభివృద్ధి కార్యక్రమం క్రింద విజయవాడలో సాంద్ర వ్యవసాయ పథకాన్ని అమలు జరపటంలో తోడ్పడటానికి అమెరికా అంతర్జాతీయాభివృద్ధి సహాయ సంస్థ ఒక వ్యవసాయ నిపుణున్ని పంపించింది.

ఎరల్ ఇర్విన్ బేకర్ అనే ఈ 54 సంవత్సరాల వయస్సుగల అమెరికన్ నిపుణుడు గతవారంలో మద్రాసు చేరుకున్నాడు. సాంద్ర వ్యవసాయ మండల కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ సలహాదారుగా ఈయన పని చేస్తారు వీరికి ఇండియా వ్యవసాయ సమస్యల గురించి మంచి అనుభవం ఉంది. 1954 నుంచి 1960 వరకు తిరువనంతపురంలో ఇదే పనిలో ఉండి ఆయన ఈదేశపు వ్యవసాయ శాస్త్ర సమస్యలను బాగా ఆకళింపు చేసుకొన్నారు.

కేరళలో సమాజికాభివృద్ధి కార్యక్రమాలలో స్థానిక అధికారులకు విస్తరణ పద్ధతులలో సలహాదారుగా పని చేశారు. వ్యవసాయ విస్తరణ బ్లాకులు, విస్తరణ శిక్షణ కేంద్రాలకు కూడా సలహాదారుగా ఈయన పని చేశారు. 196 -62 ల మధ్య కాలంలో శ్రీ బేకన్ అష్టనిసాన్‌లో యు.ఎస్. ఏ. ఐ. డి. పనుపున వ్యవసాయ విస్తరణ సలహాదారుగా పని చేశారు.

డల్లాస్ (టెక్సస్) లో ఫార్మర్స్ హోమ్ ఎడ్యుకేషన్ అసోసియేషన్‌లో వ్యవసాయ నిర్వహణ నిపుణుడుగా ఉంటూ, తరువాత అమెరికా ప్రభుత్వోద్యోగంలో చేరారు. ఈయన 1954 అక్టోబరులో ఇండియాలో పని చేయటానికి పంపబడ్డారు. శ్రీ బేకన్ టెక్సస్ యూనివర్సిటీ పట్టభద్రుడు- పదేళ్ళు వ్యవసాయ శాస్త్ర అధ్యాపకులుగా పని చేశారు-

శ్రీ బేకన్ వెంట వారి పత్నిమణి కూడా విజయవాడ వస్తున్నారు. వీరి అబ్బాయి జో మైకేల్ బేకన్ (21) ప్రస్తుతం టెక్సస్ లో టార్లటన్ కాలేజీలో చదువుకుంటున్నాడు-

మధ్యప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల వ్యవహారాలు

డా॥ బూర్గుల త్వరలో నివేదిక నందజేయనున్నవైనం

హైదరాబాద్, జూన్ 3

మధ్యప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మూల్‌చంద్ దేశ్‌లహరా డా॥ బి- రామకిషన్ రావుతో కలియుటకు నిన్న యిచటికి వచ్చారు-

మధ్యప్రదేశ్‌లో యీమధ్యజరిగిన యెన్నికలందు కాంగ్రెస్ పెక్కు స్థానాలలో ఓడిపోవుటకు కారణమేమో విచారించుటకు కాంగ్రెస్ అధిష్ఠానవర్గం డా॥ రామకిషన్ రావును కోరింది- డా॥ రామకిషన్ రావు విచారణానంతరం మధ్యప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని కలియలేదట- త్వరలో నివేదికఎ-ఐ-సి-సి-కిఅందజేయబడునని డా॥ రామకృష్ణారావు తెలిపారు-

చింతపల్లి సమితి కోఆప్టు సభ్యుని యెన్నిక

చింతపల్లి, జూన్ 3

స్థానికపంచాయతీ సమితి బ్లాక్‌లో యేర్పడ్డ నత్యత్వ ఖాళీని భర్తీచేయుటకై గత నెల 30 న బ్లాక్ సమాచార కేంద్రంలో యెన్నికల సమావేశం జరిగింది గడియ గౌరారంగ్రామ పంచాయతీ అధ్యక్షులు శ్రీ వి. నారాయణరావు సమితి కోఆప్టు సభ్యుడుగా యెన్నికైనట్లు సమావేశంలో ప్రకటించబడినది. సమితి అధ్యక్షులు ఎన్నికల నిర్వహణోద్యోగిగా వ్యవహరించారు.

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులు గారిచంద్రయ్య ఫోన్ నెం. 4891

హైద్రాబాద్, జూన్ 3

బంగారం 10 గ్రాం	125.50
ఆర్నోక్ చిప్	"125.75
వరసను	99.00
వెండి (100)	218.00
వెండిచిల్లర	2-27

బాలికల పాలిటెక్నిక్

హైద్రాబాద్

(ఎగ్జిబిషన్ సొసైటీచే నిర్వహించబడుచున్నది)

హైద్రాబాద్ బాలికల పాలిటెక్నిక్‌లో ప్రవేశములు

(i) హైద్రాబాద్ బాలికల పాలిటెక్నిక్‌లో అగువ కోర్సులలో ప్రవేశమునకు బాలికలనుండి దరఖాస్తులు 26-6-1962 లోపు ప్రిన్సిపాల్‌కు అందునట్లు కోరబడుచున్నవి.

1. సివిల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా 3 సంవత్సరములకాలం
2. రేడియో ఇంజనీరింగ్‌లో డిప్లొమా .. ..
3. ఆర్టు టెచ్చర్‌లో సర్టిఫికెట్ .. ..
4. ఇన్‌స్టిట్యూషనల్ మేనేజిమెంటు .. ..
5. కమర్షియల్ ప్రాక్టీస్‌లో డిప్లొమా 2 సంవత్సరములకాలం
6. ఫార్మసీ .. ..

నిర్ణీత దరఖాస్తు ఫారములను ప్రిన్సిపాల్ బాలికల పాలిటెక్నిక్ హైద్రాబాద్ నుండి ఫారమునకు రు. 0-25 న. పై నగదు లేక మనియార్డరుద్వారా చెల్లించి దానిపెంట 0-15 న. పై స్టాంపుగల స్వంత అడ్రసు కవరును జతపరచి పంపించేయెడల పొందవచ్చును.

(ii) రాష్ట్రములో తెలంగాణ ప్రాంతపు నివాసులైన అభ్యర్థినులకు ఇతరులకంటె ప్రాధాన్యత యివ్వబడును మరియు అభ్యర్థినులు కింద పేర్కొనబడిన యోగ్యతలు కలిగియుండవలెను.

(1) 1-7-1962 కు 15 సం॥ వయస్సు నిండియు 21 సం॥ వయస్సు పూర్తి కాకుండా వుండవలెను. వెనుకబడ్డ తరగతులకు మరియు ఆంగ్లో-ఇండియన్ వర్గములకు సంబంధించిన అభ్యర్థినులకు ఒక సంవత్సరం హెచ్చువయసుపరిమితి సడలింపబడును మరియు నిమ్న జాతులు, కొండతరగతుల వారికి 3 సంవత్సరములు సడలింపబడును. ఏ పరిస్థితులలోను ఏ విధముగానైనా శాసిత వయః పరిమితి సడలింపబడదు.

(2) ఎల్. పి. ఇ మరియు ఎల్. ఆర్. ఇ తరగతులలో ప్రవేశము కోరు అభ్యర్థినులు కాంపోజిట్ గణితముతో హెచ్. ఎస్. సి లేక ఎస్. ఎస్. ఎల్. సి పరీక్ష లేక గణితము ఐచ్ఛికముగా మెట్రిక్యులేషన్ పరీక్ష లేక వీటికి సమానమయిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గుర్తింపబడిన ఏ యితర పరీక్షయిన ప్యాసవలెను.

(3) కమర్షియల్ ప్రాక్టీలో డిప్లొమా కోర్సుకు ప్రవేశము కోరదలచె అభ్యర్థినులు హెచ్.ఎస్.సి లేక ఎస్.ఎస్.ఎల్.సి లేక ప్రభుత్వముచే గుర్తించబడిన సమానమైన యితర పరీక్ష ప్యాసవలెను.

(4) ఆర్టు టెచ్చర్‌లో సర్టిఫికెట్ కోర్సుకు ప్రవేశము కోరదలచే వారు గుర్తింపబడిన యూనివర్సిటీలో లెక్కలు, ఫిజిక్స్, సైన్సులతో పి. యు. సి. లేక సమానమైన పరీక్ష ప్యాసవలెను.

(5) ఫార్మసీ కోర్సులో ప్రవేశముకోరే అభ్యర్థినులు మెట్రిక్యులేషన్ లేక హైస్కూల్ పరీక్ష లేక గుర్తింపబడిన ఇండియన్ యూనివర్సిటీ లేక బోర్డుయొక్క పట్టేతర ప్రకారం సైన్సులో ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష లేక తత్సమానమైన పరీక్షలలో దేనికైన సమానముగావుండి ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియాచే అంగీకరించబడే ఏ యితర పరీక్షయిన ప్యాసయి వుండవలెను.

(6) ఇండస్ట్రియల్, మేనేజిమెంటు, కోర్సులకు ప్రవేశము కొందరుగల అభ్యర్థినులు మెట్రిక్యులేషన్ లేక హెచ్. ఎస్. సి. ఎస్. ఎస్. ఎల్. సి లేక ఇంగ్లీషు, జనరల్ సైన్సు, గణితములలో సమానమైన ఏ యితర పరీక్ష ప్యాసయి వుండవలెను. ఫిజిక్స్, కెమిస్ట్రీలో మెట్రిక్యులేషన్ ప్యాసయినవారికి ప్రాధాన్యత గలదు.

(iii) ప్రతి దరఖాస్తువెంట ప్యాసయిన పరీక్ష యొక్క మార్కుల జాబితా పుట్టిన తేది సర్టిఫికెట్ అభ్యర్థిని నిమ్న జాతులు, కొండతరగతులు వెనుకబడ్డ తరగతులకు సంబంధించివుండే యెడల కమ్యూనిటీ సర్టిఫికెట్ డిప్యూటీ తహసిల్‌దార్ పదవికి తక్కువ కానట్టి రెవిన్యూ అధికారులచే యివ్వబడిన వాటిని జతపరుచవలెను. డిప్యూటీ తహసిల్‌దార్ పదవికంటె తక్కువలేనట్టి రెవిన్యూ అధికారులచే యివ్వబడిన నివాసపు సర్టిఫికెట్ కూడా దరఖాస్తువెంట జతపరుచవలెను.

(iv) రుసుము: బోధనా రుసుములేదు. ప్రవేశము పొందిన తరువాత అభ్యర్థినులు దిగువ పైకమును చెల్లించవలెను.

రిజిస్ట్రేషన్ రుసుము: దరఖాస్తుతో	రు. 4/-	
స్పోర్ట్సు రుసుము:	రు. 8/-	ప్రవేశము పొందిన జాబితాలో చేర్చుటకు ఐదు సమయములు చెల్లించవలెను.
యూనియన్ రుసుము:	రు. 5/-	
మ్యాగజైన్ రుసుము:	రు. 4/-	
లైబ్రరీ డిపాజిట్	రు. 15/-	
ల్యాబ్ & వర్క్‌షాప్ డిపాజిట్	రు. 10/-	

(v) స్కాలర్ షిప్పులు 25 శాతం విద్యార్థులకు సంవత్సరములో 10 మాసములు అభ్యర్థికి రు. 30/- నుండి రు. 50/- వరకుగల శ్రేణిలో "మెరిట్-కమ్-మీన్స్" పద్ధతులపైన స్కాలర్ షిప్పులు యివ్వబడును.

తేది 1-6-1962
ఎగ్జిబిషన్ గ్రౌండ్స్,
ముకరంజాహిరోడ్
హైద్రాబాద్ (ఆం. ప్ర)

ప్రిన్సిపాల్

14 వ సంయుక్త వారం!

బి. ఎ. ఎన్. ప్రొడక్షన్స్:

భీష్మ

రీగల్ రాహత్‌మహల్

ఖైరతాబాద్ ముషీరాబాద్

ఆటలు: 6-00, 9-30.

మార్కండేయ- వరంగల్

—పూర్ణ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

పినన్ పిక్చర్స్:

పెళ్ళి కానుక

(తెలుగు)

తా: నాగేశ్వరరావు, బి. సరోజాదేవి, రేలంగి, కృష్ణకుమారి.

దర్శకత్వం:- శ్రీధర్.

దీపక్ మహల్ - హైద్రాబాద్.

ఆటలు: 6-00, 9-30.

—నవయుగ విడుదల.

స్వస్తిక్

రెడ్డి అండ్ కో

రిజిష్టర్డ్

స్థాపితం 1920

గోపాలపురం. తూ॥ గో॥ జిల్లా

కుమ్మ బొల్లి మేహపొడి

శాస్త్రీయ వగైరా చర్మ, సుఖ, స్త్రీల కుసుమ వ్యాధులకు గ్యారంటీ చికిత్స

ఆయుర్వేద ఔషధములు లభించును.

REDDY & CO. (REGD) GOPALAPURAM, E.G. Dt. (A.P.)

కేటలాగు సలహా ఉచితము.

మా బ్రాంచి ఆఫీసు: 8560 కింగ్స్‌వే సికింద్రాబాద్.

నోటీసు

ప్రభుత్వ బేసిక్ శిక్షణా పాఠశాల, ఆర్మూరు

ప్రభుత్వ బేసిక్ శిక్షణా పాఠశాల, ఆర్మూరు తేది 1-6-62 నుండి తెరువబడినది. కావున ఈ పాఠశాల ఉప విద్యార్థులందరును జూన్ మొదటి తేది నుండి హాజరు కావలయునని ఇందు మూలమున తెలుపబడుచున్నది.

సౌందర్యం చక్కగా దువ్వుకొనుట వల్ల కలుగును

స్వస్తిక్ పెర్ ఫ్యూమ్డ్ కాస్టర్ ఆయిల్

శిరోజాలను సొగసుగా వుంచును

హెయిర్ స్టయిల్

స్వస్తిక్ హెయిర్ స్టయిల్ "పంక్చా"

1. మీ పై జోళాంలో కొద్ది దానిమను అక్షింతా దుల్ల పిన్నులతో బిగించండి.
2. మీగుళ్ళ శ్రోళాంను పెంచుకుంటూ మీ తలకు పైపుకు సున్నగా ఉన్నవుంది. కొన అది పైకెత్తి మొదట తట్టకు దిగువగా గుండ్రని మరకగా వచ్చునట్లుగా తిప్పండి

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లి., బొంబాయి

7 వ సంయుక్త వారం

వరలక్ష్మీ పిక్చర్స్‌వారి
దక్షయజ్ఞం
(తెలుగు)

డా॥ ఎన్.టి. రామారావు, దేవిక,
ఎస్ వి. రంగారావు,
కన్నాంబ, నాగయ్య,
బాలకృష్ణ, పద్మనాభం,
రాజశ్రీ, మీనాకుమారి.

సాగర్ - హైదరాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30.

లక్ష్మి - వరంగల్
శశిమహల్ - రాయ్‌చూర్.
మోహన్ - నిజామాబాద్.
—రాజశ్రీ పిక్చర్స్ విడుదల.

నేడు 5, 6, 7 తేదీలు
మ॥ 2-30 గం.
ప్రత్యేక మ్యాట్నీలు
సంఘం
(తెలుగు)
డా॥ ఎన్. టి. రామారావు.
వైజయంతిమాల, అంజలిదేవి.
కమల్ టాకీస్
చాదర్‌ఘాట్
ఫోన్ నెం: 5996.

ఓ పెద్దమనిషీ.....!
"గుండమ్మ వస్తున్నది జాగ్రత్త ఆమె యింటిని నియంతలా పరిపాలిస్తుంది.
ఫిరంగి గుండులా విరుచుకపడుతోంది!
విజయా వారి:
గుండమ్మ కథ
(తెలుగు)



డా॥ నాగేశ్వరరావు, జమున, ఎన్. టి. రామారావు, సావిత్రి,
ఎస్. వి. రంగారావు, విజయలక్ష్మి, రమణారెడ్డి, సూర్యకాంతం.
దర్శకత్వం: నిర్మాతలు:
కె. కామేశ్వరరావు బి. ఏ. నాగిరెడ్డి మరియు చక్రపాణి.
7-6-62 (గురువారం) గొప్ప విడుదల
ప్రభాత్ & అలంకార్
హైదరాబాదు సికింద్రాబాదు
మరియు
రామా- వరంగల్. మోహన్ - నిజామాబాద్
విజయ విడుదల

తుపాకులు, తోటాలు, మందుగుండ్లు
క్రొత్త విక్రయశాల తెరువబడినది



ఆరిఫ్
ఆయుధాల, తుపాకుల, మందుల, కర్మాగారము
అల్లాఉద్దీన్ బిల్డింగ్, పత్తర్‌గట్టి హైదరాబాద్ (ఆం. ప్ర)
ఫోన్ నెం. 4639
తుపాకుల పని చేయగలిగినవారు అవసరము.
పై నుదహరింపబడిన నూతన అడ్రసు గమనించగలరు.

Edited Printed and Published by N Narotham Reddy M.A. for the Golkonda Publication Ltd Golkonda Printing Press Hyderabad A P

ఎక్సయిజు కంట్రాక్టర్ల నుండి బకాయి వసూళ్ళు

క్లెయిములపై ఒక పరిశీలన కమిటీ వేయాలని అభ్యర్థన

హైదరాబాద్, జూన్ 8

తెలంగాణ ఎక్సయిజు కంట్రాక్టర్ల సమావేశం ఒకటి నేడు జరిగి పాత ఎక్సయిజు బకాయిల వసూళ్ళ విషయం చర్చకు వచ్చింది.

పాత బకాయిలను గురించి ప్రభుత్వానికి ఎక్సయిజు కంట్రాక్టర్లు తెలుపుకున్న విషయాల్ని ఏ పరిస్థితులలో ఆ బకాయిలు పేరుకు పోయింది ప్రభుత్వం సానుభూతితో పరిశీలించాలని కోరబడింది. ఈ బకాయిలు కొన్ని పోలీసు చర్యకుపూర్వంనాటివి కూడా ఉన్నాయట.

బకాయిలన్నీ పేరుకు పోవడానికి కారణాలను వివరిస్తూ వివిధ క్లెయిముల్ని పరిశీలించేందుకుకమిటీనివేయాల్సిందిగా యీ సమావేశంలో అభ్యర్థి చబడింది. ఆ పరిశీలన అనంతరం ఎక్సయిజు కంట్రాక్టర్లు నికరమైన బాకీని దఫాల వారీగా చెల్లిస్తారని తెలుపబడింది.

ఎక్సయిజు కంట్రాక్టర్ల కష్టనిష్ఠురాల్ని ప్రభుత్వానికి అవగతం చేయడానికి శ్రీ ఎన్. బాలరాజయ్యకు అధికారాలిస్తూ సమావేశం నిర్ణయించింది.

అల్జీరియా ఘర్షణల్లో 7 గురి మృతి

అల్జీర్స్, జూన్ 8

నిన్న అల్జీరియాలో జరిగిన ఘర్షణలందు ఇద్దరుస్త్రీలు, 5 గురు యూరోపియనులతోపాటు మొత్తం 7 గురు మరణించారని సైనికవర్గాలు నేడు ప్రకటించినవి.

ఇద్దరు యూరోపియన్లు, ఒక ముస్లిం గాయపడ్డారనికూడ ఆ ప్రకటనలో యుంది.

ఆకాశవాణి కుర్సియాంగ్ కేంద్రం ప్రారంభం

కొండజాతి ప్రజలకు రేడియోశ్రవ సౌకర్యాల విస్తరణపథకంలో ఇదొకటని డా॥ గోపాలరెడ్డి వివరణ

కుర్సియాంగ్, జూన్ 8

కుర్సియాంగ్ రేడియో కేంద్రం ఈప్రాంత ప్రజల సాంస్కృతిక జీవనంలో ప్రముఖ సంఘటన. ఆకాశవాణి తృతీయ ప్రణాళికలో నెలకొల్పిన తొలికేంద్రం ఇదే. దేశం నాలుగు చెరగులాగల ప్రజలకు రేడియోశ్రవణ సౌకర్యాల సత్వర విస్తరణకు అది తలపెట్టిన గురుతర కార్యక్రమంలో ఇదొక భాగం అని కేంద్ర సమాచార రేడియోమంత్రి డా॥ బెజవాడ గోపాలరెడ్డి నిన్న ఇక్కడ రెండుకిలోవాట్ల షార్టువేవ్ కేంద్రం ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహిస్తూ ప్రవచించారు.

తృతీయ ప్రణాళిక ఫలితముగా మీడియంవేవు కార్యక్రమాలు ప్రసారమయ్యే ప్రాంతం 87 శాతంనుంచి 61 శాతంకు పెరుగగలదనీ, రేడియో శ్రవణ సౌకర్యాలుగల ప్రాంతాల ప్రజలసంఖ్య కూడా 55 శాతం నుంచి 74శాతంకు పెరుగగలదనీ, మొత్తము 8.94 కోట్ల రూపాయల వ్యయంతో 58 కొత్త ట్రాన్సుమిటర్లు 84 రిసీవింగు కేంద్రాలు నెలకొల్పగలరనీ కూడ ఆయన చెప్పారు.

సిలిగురిలో మరొకటి

తృతీయ ప్రణాళికా కాలములో బెంగాల్‌లోని సిలిగురిలో 20 కిలోవాట్ల మీడియంవేవు ప్రసారక యంత్రం నెలకొల్పబడగలదనీ, ఫలితముగా కలకత్తా కేంద్రపుకార్యక్రమాలను ఉత్తర బెంగాల్‌లోని రేడియో శ్రవణ సౌకర్యాలులేని ప్రాంతాలకు అ ట్రాన్సుమిటర్ ప్రసారంచేయగలదనీ రేడియో సమాచార మంత్రి అన్నారు.

వివిధభారతి కార్యక్రమాల కోసం కలకత్తాలో అదనపు ట్రాన్సుమిటర్ నెలకొల్పబడగలదనీ కలకత్తా రేడియో కేంద్రం అభివృద్ధి చేయబడగలదనీ కూడ ఆయన చెప్పారు.

డా॥ గోపాలరెడ్డి తమ ప్రసంగములో యింకా ఇలా చెప్పారు: కుర్సియాంగు కేంద్రం కేవలం రిలే చేసే కేంద్రం కాదు. స్టూడియోలు ట్రాన్సుమిటరు, రిసీవింగ్ కేంద్రాలు కలిగి ఉన్నదీ. ఈప్రాంతపు సైన్సుకు సంబంధించిన దృశ్యాల పార్టు వేవు ట్రాన్సుమిటర్ తప్ప గత్యంతరం లేకపోయింది. అవసరముకాకుండా చేయడానికి 28 కిలోవాట్ల ట్రాన్సుమిటరుమాత్రం ముందు నెలకొల్పుతున్నారు. ఈ ప్రాంతపు అన్ని గ్రామాలకు కార్యక్రమాలు వినపడడానికి కాలక్రమానుశక్తి మంతమయిన ట్రాన్సుమిటరు నెలకొల్పుతారు.

కొత్త రేడియో కేంద్రం ఆప్రాంతపు ప్రజల సాంస్కృతిని వెలికి తేవడానికీ, తమకు తెలిసిన భాషలో విద్యా వినోద కార్యక్రమాలను వినడానికి తోడ్పడగలదు. కుర్సియాంగు రేడియో కేంద్రం పశ్చిమ బెంగాలులోని డార్జిలింగు జిల్లాప్రజలకూ, సిక్కిం, భూటానులలోని ప్రజలకు శ్రవణ సౌకర్యాలను విస్తరింప జేయగలదు. నేపాలీ, భూటియా సిక్కిమీస్, బెంగాలీకార్యక్రమాలు, అడపా దడపా ఇంగ్లీషు హిందీ కార్యక్రమాలుప్రసారంచేస్తారు. ఆ కేంద్రం చిన్నదయినా దానికార్యక్రమాలు గురుతరమయినవి. వివిధరకాల లోగోతల అభిరుచులకు అనుగుణముగా రెండురకాల భక్తిసంగీతం ప్రసారము అవుతుంది, పంచ భాషలలో వార్తా వాహినుల ప్రసారమవుతాయి. సంగీతము ముఖ్యంగా జానపద సంగీతము పుష్కలముగా ఉంటుంది. ఒక నిర్ణీత వేళలో వివిధభారతి కార్యక్రమాలను పరిశీలనివారం తదితర రోజులలో ఢిల్లీనుంచి జాతీయ సంగీత కార్యక్రమము తదితర కార్యక్రమాలను రిలే చేస్తుంది.

ఆకాశవాణి ద్వారా ప్రసారితమవుతున్న ముఖ్యమయిన కార్యక్రమాలలో గ్రామస్థుల కార్యక్రమము ఒకటి. పల్లెసీమలలోని ప్రజలు సాయంవేళ ఒకచోటజేరి ఈ కార్యక్రమాన్ని వినడానికి వీలుగా సాముదాయక రేడియో పెట్టెను ఏర్పాటుచేయడంలో రాష్ట్రప్రభుత్వాల సహకారం అవసరమవుతుంది నేపాలీ, సిక్కిం, టిబెటన్ భాషలలో వారానికి రెండుసారులూ, భూటియా భాషలో వారానికి ఒకసారీ గ్రామస్థుల కార్యక్రమాలు ప్రసారమవుతాయి కేయాకు కార్మికులకు ప్రత్యేకకార్యక్రమాలు నేపాలీ హిందీ భాషలలో వారానికి తలా ఒకసారి ప్రసారం చేయబడుతాయి క్రీడా మహిళలకు, బాలురకు పాఠశాల విద్యార్థులకు ఉద్దేశించిన కార్యక్రమాలు కూడా ప్రసారమవుతాయి.

భావసమైక్యత

ఈ కార్యక్రమాలు ప్రభావవంతమైన సాంస్కృతిక జీవనముపై ప్రగాఢంగా ఉంటుంది. వివిధ భాషలలో కార్యక్రమాలను ప్రసారం చేయడం ఆకాశవాణి విశిష్టత. ప్రపంచంలో బహుళ దేశాలు ప్రసార వ్యవస్థ కూడా దేశీయులకు ఉద్దేశించిన కార్యక్రమాలను ఆకాశవాణి వలె యిన్ని భాషలలో ప్రసారంచేయడంలేదేమో దేశీయులకుద్దేశించి ఆకాశవాణి 17 భాషలలోనూ, 61 మాండలిక భాషలలోనూ 84 ఆదివాసి భాషలలోనూ కార్యక్రమాలను ప్రసారం చేస్తున్నది. ఈప్రాంతీయ కార్యక్రమాల ద్వారానే ఆకాశవాణికిగల జవాదరణనుగడించవచ్చును.

భావ సమైక్యతకు ఆకాశవాణి కూర్చుతున్న దోహదాన్ని గురించి కూడా ఈసందర్భంలో ప్రస్తావించదలిచాను.ఆకాశవాణివివిధభాషల్లోప్రసారాలను నిర్వహిస్తున్నప్పటికీ కార్యక్రమ మార్పిడివిభాగం ద్వారా వివిధ ఆకాశవాణి కేంద్రాలమధ్య సమన్వయము సాధించబడుతోంది. నిజానికి ప్రతీ కేంద్రపు కార్యక్రమాలలోనూ దాదాపు 20 శాతం కార్యక్రమాలు కార్యక్రమ మార్పిడి విభాగంద్వారా అందిన ఇతర కేంద్రాల కార్యక్రమరికార్డింగులే.

ఆకాశవాణి ప్రసారం చేస్తున్న సంగీత, నాటక, రూపక, కావ్య, సమకాలీన సాహిత్య జాతీయ కార్యక్రమాలు దేశపు సాంస్కృతిక సాంఘిక ఆర్థిక జీవనాలను ప్రతిబింబింప జేస్తున్నాయి ఇట్టి జాతీయ కార్యక్రమాలను రూపొందించి ప్రసారం చేయడములో దేశంలో వివిధ రేడియో కేంద్రాలలో పనిచేస్తున్న పండితులూ, నటులూ, గాయకులూ, ఇంజనీర్లూ- వీరంతా పాత్రవహిస్తున్నారు.

జానపద సాహిత్యం

ప్రతియేటా సాహిత్యసమారోహ్ జాతీయ కవిసమ్మేళనాలను ఏర్పాటు చేయడం ద్వారా ఆకాశవాణి దేశములో వివిధ భాషలలోను ప్రసిద్ధులైన కవులనూ, సాహిత్య వేత్తలనూ ఒకచోట సమావేశపరచి వారు పరస్పరం ఒకరి అభిప్రాయాలు ఒకరు తెలుసుకుంటూ దేశపుసాహిత్యాన్ని సుసంపన్నము చేయడానికి వీలు కల్పిస్తున్నది.

విద్యావంతులకు ఉద్దేశించిన యీ కార్యక్రమాలకుతోడు, పల్లెపట్టులలో నివసించే ప్రజలకు వినోద శాలక్షేమం సమకూర్చేందుకు ఆకాశవాణి జానపద సంగీత- జానపద సాహిత్య కార్యక్రమాలను ప్రసారంచేస్తున్నది. దేశపు మూలప్రాంతాలనుంచి సేకరించిన జానపద గేయాల రికార్డింగులు సాంస్కృతిక సమైక్యతను చాటుతున్నాయి. ఆకాశవాణి శాలూకు కార్యక్రమ మార్పిడివిభాగం దాదాపు 6 వేల నిముషాలపాటు ఏకధాటిని ప్రసారం చేయడానికి వీలయినన్ని జానపద గేయాలను సేకరించి రికార్డులు భద్రపరిచింది. జానపద గేయ సంపదను వృద్ధి చేయడానికి కుర్సియాంగ్ రేడియో కేంద్రం కూడా దోహదం చేయగలదని నా విశ్వాసం. పశ్చిమ బెంగాలు ముఖ్యమంత్రి డా॥ బి.సి. రాయి. ఆ రాష్ట్రప్రభుత్వం సహాయసహకారాలు లేకపోతే ఈ కేంద్రాన్ని ఇంతత్వరగా నెలకొల్పడం సాధ్యమయ్యేది కాదు. స్టూడియో, ట్రాన్సుమిటర్లు నెలకొల్పిన రెండు భవనాలు సరసమయిన అద్దెకు లభించేటట్లు రాష్ట్ర ప్రభుత్వం తోడ్పడి ఆకాశవాణి శ్రవణీయ ప్రణాళిక తొలిలక్ష్యాన్ని సాధించినమనతను చేకూర్చింది. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంతో పాటు సిక్కిం భూటాన్‌ల లోని పాలకవ్యవస్థలు యిక ముందు కూడ ఆకాశవాణికి ఈ కేంద్రం నిర్వహణలో తోడ్పడగలవని ఆశిస్తున్నాను

ఈ రేడియో కేంద్రాన్ని ప్రారంభించడానికి పశ్చిమ బెంగాలు గవర్నర్ శ్రీమతి పద్మజా నాయుడు దయతో మా ఆహ్వానాన్ని స్వీకరించినందుకు సంతోషం. విశేషంగా ప్రజాదరణ పొందిన శ్రీమతి పద్మజా నాయుడుకు కృతజ్ఞత తెలియచేస్తున్నాను

ప్రాచీన సంస్కృతి, శిష్టమయిన జీవిత విధానాలుగల ఆ ప్రాంత ప్రజలకు సేవచేయడానికి ఈకొత్త రేడియో కేంద్రం కంకణం కట్టుకున్నది. యీ కేంద్రం సృష్టించే కార్యక్రమాల శాశ్వతత, మాధుర్యం ఆప్రాంతమంతా విస్తరించి అక్కడి ఆబాలగోపాలాన్ని ఆనందాబ్ధిలో ఉయ్యాల లూగించగలదని ఆశిస్తున్నాను. బరువు భారంతో పనిచేసే శేయాకు తోటలలోని కార్మికులకు ఈ కేంద్ర కార్యక్రమాలు వినోదాన్ని విజ్ఞానాన్ని కలిగించగలవని ఆశిస్తున్నాను ఈ కేంద్రం వివిధ భాషలవారు వివిధవర్గాలమధ్య సౌహార్దాన్ని సామరస్యాన్ని పెంపొందించి సర్వముఖసంస్కృతి కేంద్రంగా విరాజిల్లాలని నా ఆకాంక్ష





శోధన నాళికలో కుష్ఠు వ్యాధి క్రిములు

బ్రిటిష్ శాస్త్రవేత్తల కృషి

లండన్, జూన్ 8

మానవులకు వచ్చే కుష్ఠు వ్యాధి క్రిములను శోధన నాళికలో పెంచే శాస్త్రవేత్తలలో బ్రిటిష్ శాస్త్రవేత్తలు మొదటివారయ్యే అవకాశం కనిపిస్తున్నది- ఆ విధంగా యీ వ్యాధి నివారణ పరిశోధనలో ఒక పెద్ద అవరోధం వైదొలుగుతుంది-

లండన్‌లోని వైద్య పరిశోధనల సంస్థ డాక్టర్లు చక్కెరలో మానవుని కుష్ఠువ్యాధి క్రిములు విస్తరించేటట్లు చేశారు- ఇక అతరువాత క్రిములు వేటికి అవి విడిపోయి, ఎక్కువ కావడము జరగాలి- అది జరిగితే ముందులో ఏవి పనికి వచ్చేది తేల్చడ సులభము అవుతుంది-

కుష్ఠువ్యాధిని కలిగించే క్రిములు త్వరగా పెరుగకపోవడం యీ వ్యాధి నివారణ పరిశోధనలలో ఇంతవరకూ పెద్ద ఆటంకంగా ఉన్నది- మిగతా వ్యాధుల క్రిములు 4 గంటలలో 4,000 లుగా పెరుగుతవి- కుష్ఠు వ్యాధి క్రిములు పెరగడానికి 10 14 రోజులు పడుతుంది- అందువల్ల వాటిని నివారించే మందులకు సంబంధించిన పరిశోధనలు కష్టమవుతూ వచ్చినవి

అట్లాంటి శోధన నాళికలో కుష్ఠు వ్యాధి క్రిములను పెంచడం సాధ్యమైతే వ్యాధి నివారణ మందుల పరిశోధనలు సులభమవుతవి-

రిపబ్లిక్ దినోత్సవ దీపాలంకరణ బహుమతులు

హైదరాబాదు జూన్ 8

1962 వ సంవత్సరం రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంగా జంట నగరాలలో భవనములను దీపాలతో అందంగా అలంకరించినవాటికి ప్రభుత్వం రెండు బహుమతులను ప్రకటించింది. అందులో మొదటి బహుమతి వందరూ. 150 లు హైదరాబాదులోని నిజాం క్లబ్‌కు రెండవ బహుమతి వందరూ 100లు సికింద్రాబాదులోని ప్రగతి టూల్స్ సంస్థకు లభించాయి.

ఆఫ్ఘనిస్తాన్‌లో మిడుతల దండ్లు

సంహారానికి యేర్పాట్లు

న్యూఢిల్లీ, జూన్ 8

ఆఫ్ఘనిస్తాన్‌లో మిడుతల దండ్ల సంహారానికి ఆల్డ్రిన్ అనేఒక శక్తిమంతమైన క్రిమి సంహారక ఔషధం ఇక్కడనుంచి కాబూలుకు యీ నెల 1 న విమానంలో పంపబడింది.

ఈయేడు విపరీతంగా వచ్చిన మిడుతల దండ్లు ఆఫ్ఘనిస్తాన్‌లోనే కాకుండా ఇండియా తదితర పొరుగు దేశాలలోకూడా పంటలకు ప్రమాద భరితమైనవి, కాబూలులోని యు. ఎస్. ఏ. ఐ.డి శాఖ అభ్యర్థనపై ఇండియాలోని అమెరికా అంతర్జాతీయ అభివృద్ధిసంస్థ ఈ మందులు పంపుతున్నది.

మరికొంత మందు ఈ వారాంతంలో కాబూలుకి చేరవేయబడుతుంది అంటే మొత్తం 16,000 ఎకరాలలో మిడుతలను సంహారించటానికి ఈ మొత్తం 2990 లీటర్ల ఆల్డ్రిన్ సరిపోతుందన్నమాట. తమందు చల్లటానికి ఆఫ్ఘనిస్తాన్‌లో విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నవి.

కేరళ మిశ్రమ ప్రభుత్వ విభేదాలపై ఢిల్లీలో చర్చలు

కాంగ్రెసు కార్యవర్గం కూడా సమస్యను పరిశీలించే అవకాశం

న్యూఢిల్లీ, జూన్ 8

కేరళ రాష్ట్రంలో న్యూక్లర్ల సమస్యపై మిశ్రమ మంత్రివర్గంలో ఉభయ పక్షాలు- కాంగ్రెసు, పి- ఎస్- పి-ల మధ్య ఏర్పడిన వైరుధ్యానికి సంబంధించిన అంశాలపై నేడు కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి సాదిఖలీ పరిశీలక చర్చలు ప్రారంభించారు-

కేరళ ముఖ్యమంత్రి శ్రీ పట్టం తాను పిళ్ళై, కేరళ పి- సి- సి- అధ్యక్షుడు శ్రీ సి- కె- గోవిందన్ నాయర్‌లతో నేడాయన మాట్లాడారు- అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ సాదిఖలీ కేరళ మిశ్రమ మంత్రివర్గం కొనసాగగలదన్న ఆశాభావాన్ని వ్యక్తపరిచారు-

ఈ చర్చలు మరో రెండు మూడు రోజులు సాగవచ్చునని బహుశా యీ సమస్యను కాంగ్రెస్ కార్యవర్గంకూడా చర్చించవచ్చునని తెలుస్తున్నది-

శ్రీ తాను పిళ్ళై రేపు ప్రధాని శ్రీ నెహ్రూతో కలుస్తారు-

(మిగ కొన్ని వివరాలు 2 వ పేజీలో—see II)

రాష్ట్రంలో కొబ్బరి తోటల పెంపకం

హైదరాబాద్, జూన్ 8

ఆంధ్రప్రదేశ్‌లోని 84 వేల ఎకరాల భూమిలో కొబ్బరి తోటలు పెంచబడ్డాయి.

మైసూరు, కేరళ, మద్రాసు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములందు కొబ్బరి తోటలు పెంచబడుచున్నవి. భారత దేశంలోని యీ 4 దక్షిణ రాష్ట్రములలో నే కొబ్బరి పండించబడుతున్నది.

హుజూరాబాదు సమితి అధ్యక్ష ఉపాధ్యక్షుల యెన్నిక

హుజూరాబాదు, జూన్ 8

గత నెల 28 న హుజూరాబాదు పంచాయతీ సమితి బ్లాక్ సభ్యుల సమావేశంలో సమితి అధ్యక్షులుగా శ్రీ యం చెన్నకేశవరెడ్డి గూడూరు సర్పంచ్ యేకగ్రీవంగా యెన్నికైనారు- తర్వాత జరిగిన సమితి ఉపాధ్యక్షుల యెన్నికలో సమితికి నూతన అధ్యక్షులు శ్రీ చెన్నకేశవరెడ్డి అధ్యక్షత వహించారు- సమితి ఉపాధ్యక్షులుగా నేరెళ్ళ సర్పంచ్ శ్రీ బి- మార్కండేయులు యేకగ్రీవంగా యెన్నికైనారు- గత నెల 28 న జరిగిన సమితి కోఆప్టు సభ్యుల యెన్నికలో యీ కింది వారు యెన్నికైనారు- శ్రీయుతులు ఎల్- రంగారావు టి- జగన్నాథరెడ్డి, కె- కనకయ్య, యం: శ్రీ ఎత్తి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ

డైరెక్టర్‌గా వ్యవసాయ మంత్రి స్థానంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవసాయశాఖ కార్యదర్శిని నామినేట్ చేశారు. వ్యవసాయశాఖ కార్యదర్శి యీ సంస్థ డైరెక్టర్ బోర్డు చైర్మన్ గారు కూడా ఉంటారు.

'పరమాణు శాంతి ప్రయోజనాల' పరిశోధన

అమెరికాలో భారతీయ శాస్త్రవేత్తలచే

ఆర్గోన్ (ఇలినాయ్), జూన్ 8

చికాగోలోని భారత ప్రభుత్వ పరమాణుశక్తి పరిశోధన కేంద్రానికి చెందిన పదిహేడు మంది శాస్త్రజ్ఞులు, ఇంజనీర్లు ఇక్కడి ఆర్గోన్ నేషనల్ లేబొరేటరీలో జరుపుతున్న "అణుశక్తి శాంతి ప్రయోజనాలు" పరిశోధన మే 31 వ తేదీతో పూర్తయింది.

అమ్మోనియా అణుశక్తి కమిషన్ తరఫున షికాగో యూనివర్సిటీలో నిర్వహించబడుతున్న ఆర్గోన్ నేషనల్ లేబొరేటరీలో వీరు ఈ పరిశోధనలు చేశారు. వీరిలో చాలమంది ఆర్గోన్ శాస్త్రవేత్తలతో కలిసి పరమాణు పరిశోధన పాఠశాలలో పాల్గొన్నారు.

వీరిలో ముగ్గురు శాస్త్రవేత్తలు ఈ శరదృతువులో కూడా అక్కడనే ఉండి అమెరికాకు అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ (యు. యస్. ఏ. ఐ. డి.) కార్యక్రమం క్రింద ఇంకా పరిశోధనలు, పరిశీలనలు జరుపుతారు. ఈ ముగ్గురి పేర్లు ఇవి: శ్రీ ఐ. ఎస్. ఛటర్, శ్రీ పి. కొట్రప్పా, శ్రీ ఆర్. బి. నుబ్రహ్మణ్యం.

ఒక టరమ్ శిక్షణ సర్టిఫికెట్టు పొందిన తతిమ్మా 14 మంది వీరు:

మనోహర్ జి. ఛైత్, రమేష్ చౌదరి, అలెప్పి వి. హరిహరన్, సునీల్ కపిల్, ఉమేష్ ఎన్. మిశ్రా, నివర్తి ఎస్. మర్కీ, శ్రీ కాంత్ ఆర్- పురంజపె, ఎస్. ఎస్. కె. ప్రసాద్, ఎరగుట్ల వి. ఆర్- రావు, రవీంద్ర ఎన్- రే, కృష్ణమూర్తి కాధరమ్ వీర్ సింగ్, ఫ్రేమ్ మహాదేవ్ శ్రీనివాసన్-

ఈ 14 మందిలో ఆరుగురు యు. ఎస్- ఏ- ఐ- డి- అఫిలియేట్లు- ముగ్గురు, యు- ఎస్- ఏ- ఐ- డి- పార్టిసిపెంట్లు- ఒకరు అంతర్జాతీయ పరమాణుశక్తి సంస్థ ఫెలోషిప్ పొందినవారు- అఫిలియేట్స్ అంటే విజ్ఞాన శాస్త్ర, కేంద్ర ఇంజనీరింగు రంగాలలో పేరు గడించినవారు- పార్టిసిపెంట్సు అంటే ఇంతకుముందు ఈ రంగాలలో ప్రత్యేక శిక్షణ జరిపి ఉండనివారు-

12 వ సంయుక్త వారం

బాబూమూవీస్ వారి
మంచి మనసులు
దర్శకుడు:
ఆదుర్తి సుబ్బారావు

కమల్ హైదరాబాద్ రాజేశ్వర్ సికింద్రాబాద్
ఆటలు: 6-00, 9-30.
శ్రీనివాస్ వరంగల్ అశోక్ నిజామాబాదు

నేటి రాత్రి నేటి రాత్రి
శ్యామ్‌ప్రసాద్ మూవీస్ సమర్పించు
స్వర్ణగౌరి
(తెలుగు)
డా॥ కాంతారావు, కృష్ణకుమారి, పద్మనాభం,
సంధ్య, లక్ష్మీదేవి, ఉదయకుమార్.
దర్శకత్వం: సంగీతం:
వై. ఆర్. స్వామి(ఎమ్. ఎ.) ఎం. వెంకటరాజు

అశోక్ హైదరాబాద్ మనోహర్ సికింద్రాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 3-00, 6-15, 9-30.
—ఆగస్ట్ పిక్చర్స్ విడుదల.